TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




గురువారం ఫిబ్రవరి 19, 2026 | సంపుటి :01 | సంచిక :32 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5


Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

## నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...

గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ,

మిగతాది 2లో




- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

## ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం



మిగతాది 2లో

విశాఖపట్నం,ఫిబ్రవరి18: దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు.

# నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట



- పటిష్టంగా చెత్తసేకరణ పనులు
- ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు చర్యలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

2లో

గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు.

# ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు

- మున్సిపల్ శాఖ రెండు కీలక బిల్లులకు అసెంబ్లీ ఆమోదం
- భవన నిర్మాణ ఖాళీ స్థలం పన్ను 50 శాతం తగ్గింపు
- నిర్మాణ రంగంలో పారదర్శకతకు ప్రభుత్వ నిర్ణయం
- మున్సిపల్ చట్టాల్లో లెప్రసీ పదం తొలగింపు
- వివక్ష లేకుండా కుష్టు వ్యాధి బాధితులకు ఊరట



మున్సిపల్ శాఖకు సంబంధించిన రెండు కీలక సవరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది. ఖాళీ స్థలం పన్నును సగానికి తగ్గించే బిల్లు, మున్సిపల్ చట్టాల్లో లెప్రసీ పదాన్ని తొలగిస్తూ తీసుకొచ్చిన సవరణ బిల్లులను మంత్రి పొంగూరు నారాయణ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. స్వల్ప చర్చ అనంతరం శాసనసభ వీటిని ఆమోదించింది. మున్సిపల్ శాఖలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రోత్సహించేలా

2లో

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,

2లో

# అసెంబ్లీ ఆవరణలో 12 చేనేత స్టాళ్లు



- ఆప్కో ఆధ్వర్యంలో నేటి నుండి వస్త్ర విక్రయాలు
- నేతన్నలకు ఆర్థిక భరోసాయే ప్రభుత్వ ధ్యేయం
- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు నిర్వహణ
- వివిధ ప్రాంతాల ప్రఖ్యాత పట్టు చీరలు అందుబాటు

2లో

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం



2లో

- విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

- పర్యాటకులను ఆకర్షించేలా మార్కెటింగ్ వ్యూహాలు
- రాబోయే ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి
- తక్కువ బడ్జెట్‌తో సోషల్ మీడియాలో ప్రచారం
- జర్మనీ ఐటీబీ బెర్లిన్ సదస్సుకు సిద్ధం కావాలి
- ముందస్తు కర్టెన్ రైజర్ల ద్వారా ప్రజల్లోకి ఉత్సవాలు



2లో

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి వివిధ రూపాల్లో ప్రాచుర్యం కల్పించి, పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో పర్యాటక మార్కెటింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రచారం, ఈవెంట్స్, ఉత్సవాలు, ప్రకటనలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల నిర్వహించిన విశాఖ ఉత్సవ్, అరకు, గండికోట, ఫ్లెమింగో, కొండవీడు, పాకల బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటక శాఖకు వచ్చిన గుర్తింపును మంత్రి సమీక్షించారు.

# ఫ్లైట్ టికెట్టూ నాదే.. మ్యాచ్ టికెట్టూ నాదే: మంత్రి లోకేశ్ కౌంటర్

అమరావతి: ఇటీవల కొలంబోలో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌కు తన సొంత ఖర్చుతో వెళ్లానని ఏపీ మంత్రి నారా లోకేశ్ (ఛ్ఋత్ఖు ాశీఏవంష్ట్ర) స్పష్టం చేశారు. ప్రభుత్వ ధనం ఖర్చు చేసి వెళ్లినట్లు వైకాపా సొంత మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు.



ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్?" అని లోకేశ్ తనదైన శైలిలో పేర్కొన్నారు.

**బొత్స పట్టుకోల్పోయారు**

శాసన మండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ ఆ పార్టీ సభ్యులపై పట్టు కోల్పోయారని నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఒకే పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు పరస్పర విరుద్ధంగా రెండు వాయిదా తీర్మానాలు ఇచ్చారని చెప్పారు. ఒకరు కల్తీ లడ్డూపై.. మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చ కోరుతున్నారన్నారు. వారి కొట్లాటలో ఎవరు పైచేయి సాధిస్తారోనని తమకు ఆసక్తిగా ఉందని చెప్పారు. సభలో తమ స్ట్రాటజీ ఏంటో చూస్తారుగా అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
గురువారం ఫిబ్రవరి 19, 2026

# సంపాదకీయం

## కనపడని ఎప్‌స్టీన్‌ల మాటేమిటి?

కనీవినీ ఎరుగని అకృత్యాలకు పాల్పడ్డ జెఫ్రీ ఎడ్వర్డ్ ఎప్‌స్టీన్‌కు సంబంధించి అన్ని ఫైళ్లను విడుదల చేశామని అమెరికా అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించిన రెండు రోజుల్లోనే తాను నిర్దోషి అన్న విషయం రుజువయిందని, ఆ నేరస్థుడితో తనకు ఎలాంటి సంబంధాలు లేవని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ఫైళ్లలో ట్రంప్ పేరు 38వేల సార్లు ప్రస్తావితమయినప్పటికీ, వాటిలో పేర్లు దొర్లినంత మాత్రాన అందరికీ ఎప్‌స్టీన్ ఘోర కృత్యాలతో సంబంధం ఉన్నట్లు కాదని కూడా అమెరికా న్యాయశాఖ ప్రకటించింది. ఎప్‌స్టీన్ ఈ--మెయిల్స్‌లో ఉన్నవారి పేర్లపై, ఇంటర్నెట్‌లో వస్తున్న రకరకాల ఫోటోలపై మరికొంత కాలం సోషల్ మీడియాలో అనేకానేక వదంతులు రావచ్చు కాని అమెరికానే కాకుండా ఎన్నో దేశాలను కుదిపివేసిన ఎప్‌స్టీన్ ఉదంతానికి తెరదించే ప్రయత్నం చాలా బలంగా జరుగుతోంది. నిజానికి 2019లో ఎప్‌స్టీన్ అమెరికా జైలులో శవమయి తేలినప్పుడే అతడి నేరాలకు మసిపూసి మారేడుకాయ చేసే ఘట్టంలో ఒక ప్రధాన అంకం ముగిసినట్లయింది. అమెరికా ప్రధాన పార్టీల అగ్రనాయకులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది నేతలు, వ్యాపారవేత్తలు, ప్రముఖులకు ఎప్‌స్టీన్‌తో ఉన్న సంబంధాల విషయమై తామిక ప్రకటించాల్సింది ఏమీ లేదని అమెరికా న్యాయ శాఖ చెప్పడంతో అనేకమంది ఊపిరి పీల్చుకునే ఉంటారు. పైకి మర్యాదగా కనిపించే ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లోని డొల్లతనం, రాజకీయ వ్యవస్థల్లోని మురికి ఉబికి బయటకు వచ్చి తమను ముంచేయడాన్ని వారెలా ఆహ్వానిస్తారు?ఎప్‌స్టీన్ ఫైళ్లు బయటపడితే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వానికీ ముప్పు వాటిల్లవచ్చని ఆయన ప్రత్యర్థులు అనేకమంది భావించారు. అయితే అది టీ కప్పులో తుఫానుగానే తేలిపోయింది.

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో

పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బ్జడెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ / కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అ÷-దదెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అ÷-దదెలు చెల్లిస్తుంది. ఈసారి బ్జడెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మి ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మి నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మి కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మి కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆ÷-లనైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు.

# టిటిడి కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధం

అమరావతి,ఫిబ్రవరి18 టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చర్చ కాకుండా రచ్చ చేయాలనుకుంటున్న వైసిపి సభ్యుల తీరుపై మండిపడ్డారు. చేసిన పాపాలు బయటపడకుండా చేస్తున్న రాద్ధాంతంగా అభివర్ణిం చారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని సవాల్ చేశారు. ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు ఛాలెంజ్ చేశారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని మంగళవారం సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని.. ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పేపర్‌లో యాడ్‌ల కోసం రూ.600 కోట్ల ప్రభుత్వ ధనాన్నిదుర్వినియోగం చేశారని హోంమంత్రి అనిత ఆరోపించారు. వైసీపీ నేతల్లాగా తమకు దుర్బుద్ధి లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయిదా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయిదా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు. మదనపల్లి చిన్నారి ఘటన విషయంలో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతను చేసింది తప్పని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

మొదటి పేజీ తరువాయి

తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ మందికి చేరేలా సోషల్ మీడియా ప్రచారాలను వేగవంతం చేయాలని, పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే డిజిటల్ కంటెంట్‌ను వైరల్ చేయాలని సూచించారు. పర్యాటకులకు లభించే వసతులపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. 2026 మార్చిలో జర్మనీలో జరిగే 'ఐటీబీ బెర్లిన్' సదస్సులో ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాభవాన్ని చాటిచెప్పేలా పకడ్బందీగా సిద్ధం కావాలని ఆదేశించారు. పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా చూడటంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై ఏ ఉత్సవం జరిగినా ముందస్తుగా 'కర్టెన్ రైజర్స్' ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి తెలిపారు. సమావేశంలో అజయ్ జైన్, ఆమ్రపాలి కాట, విశ్వనాథన్, పద్మారాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు




మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్దిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు

మొదటి పేజీ తరువాయి

చట్ట సవరణ చేస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి వివిధ సంఘాల వినతులను పరిగణనలోకి తీసుకుని బిల్డర్లను ప్రోత్సహించడం, భవన నిర్మాణ రంగంలో పారదర్శకత తీసుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల్లో మార్పులు చేసినట్లు పేర్కొన్నారు.భవన నిర్మాణ సమయంలో ఖాళీ స్థలం పన్ను విధించడం వల్ల బిల్డర్లు, డెవలపర్స్ పై అదనపు ఆర్థిక భారం పడుతుందనే ఉద్దేశంతో ఈ పన్నును 50 శాతానికి తగ్గిస్తూ చట్ట సవరణ చేశామని మంత్రి తెలిపారు. భవన నిర్మాణ అనుమతి పొందినప్పటి నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ వచ్చే వరకు లేదా భవనం పూర్తయిన తేదీ లేదా అనుమతి చెల్లుబాటు ముగిసే వరకు ఖాళీ స్థలం పన్నులో 50 శాతం చెల్లిస్తే సరిపోతుందని వివరించారు. దీనివల్ల నిర్మాణ వ్యయ భారం తగ్గుతుందన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కుష్టు వ్యాధి బాధితుల పట్ల వివక్ష లేకుండా చూసేందుకు చట్టంలో సవరణ చేసినట్లు మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. లెప్రసీ అంటువ్యాధి కాదని, అందుకే చట్టాల్లో ఉన్న ఆ పదాన్ని తొలగిస్తున్నట్లు తెలిపారు. అంటువ్యాధుల విషయంలో ప్రభుత్వ అవసరాన్ని బట్టి ఎప్పుడైనా నిర్ణయం తీసుకుంటామని సభలో స్పష్టం చేశారు.

# అసెంబ్లీ ఆవరణలో 12 చేనేత స్టాళ్లు

మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచే లక్ష్యంతో గురువారం నుండి బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు అసెంబ్లీ ఆవరణలో ఆప్కో ఆధ్వర్యంలో 12 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం ఈ స్టాళ్లను పరిశీలించిన మంత్రి, రాష్ట్రవ్యాప్తంగా తయారవుతున్న ప్రఖ్యాత ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

పొందూరు షర్టు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు పట్టు, సాధారణ చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులు ఈ స్టాళ్లలో విక్రయించనున్నారు. సమావేశాలకు వచ్చే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, కార్యకర్తలు వీటిని కొనుగోలు చేయడం ద్వారా నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. చేనేత వినియోగం పెంచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితర ప్రముఖుల చిత్రాలతో కూడిన ఫోటో స్టాల్ను కూడా ఏర్పాటు చేశారు. నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలంతా వారంలో ఒకరోజు చేనేత దుస్తులు ధరించాలని మంత్రి సవిత కోరారు.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

మొదటి పేజీ తరువాయి

నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

మొదటి పేజీ తరువాయి

నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్

ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశిరచినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు.రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ÷ూతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే ఇవి తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రిట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు.

# పవన్ కళ్యాణ్ కాన్వాయ్ కు ప్రమాదం



**భారతీయ వెలుగు ప్రతినిధి విజయవాడ**
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాన్వాయ్కు తృటిలో ప్రమాదం తప్పింది. సిరిపురం నుంచి పెద్దవాల్తేరు వెళ్తున్న క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముందు వెళ్తున్న వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో కాన్వాయ్లోని వాహనాలు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కాన్వాయ్లోని చివరి వాహనం పాక్షికంగా దెబ్బతింది. అయితే, పవన్ ప్రయాణిస్తున్న వాహనం సురక్షితంగా ఉండటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రయాణాన్ని కొనసాగించారు.

# అంబటికి బెయిల్



**భారతీయ వెలుగు గుంటూరు ప్రతినిధి**
మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఊరట లభించింది. 2023లో సంక్రాంతి సంబరాల లక్కీడ్రా పేరుతో కోట్లు వసూలు చేశారన్న కేసులో అంబటికి గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో సత్తెనపల్లి పోలీసులు అంబటి కస్టడీ కోరుతూ దాఖలు చేసిన పిటీషనన్ను కోర్టు కొట్టేసింది. ఇప్పటికే సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన కేసుల్లో అంబటికి బెయిల్ లభించిన విషయం తెలిసిందే.

# మార్చి మొదటివారంలో పదో తరగతి హాల్ టికెట్లు...




**భారతీయ వెలుగు ప్రతినిధి విజయవాడ**
పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లు మార్చి మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు కేవీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.వెబ్సైట్తో పాటు లీప్ యాప్, మన మిత్ర వాట్సప్ నంబరులోనూ అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.విద్యార్థుల పేర్లు, ఇంటి పేర్లు, పుట్టిన తేదీ లాంటి తప్పులు ఉంటే వచ్చే నెలలో సవరణకు అవకాశంకల్పిస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మార్కుల మెమోలు జారీ చేసే వరకు విద్యార్థుల వివరాలను సరిచేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# ఒకప్పుడు దేశం మొత్తాన్ని కుదిపేసిన ప్రేమకథ




**భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి**
పట్నా యూనివర్సిటీ ప్రొఫెసర్ మటుక్నాథ్ మరియు అతని విద్యార్థిని జూలీ.
2006లో భార్య వారికి కలిసి ఉన్న దృశ్యం చూసి బయటపెట్టడంతో, సమాజం తీవ్రంగా ప్రతిస్పందించింది.నిరసనకారులు అతన్ని నల్లరంగు పూసి అవమానించారు, "లవ్ గురు" అంటూ ఎగతాళి చేశారు.పట్నా యూనివర్సిటీ అతన్ని సస్పెండ్ చేయగా, తర్వాత జైలు శిక్ష కూడా అనుభవించాల్సి వచ్చింది.అయినా సమాజ తీర్పును లెక్కచేయకుండా, తన ఉద్యోగం, కుటుంబం, గౌరవం అన్నింటినీ వదిలి జూలీతో కలిసి వెళ్లిపోయాడు.10 ఏళ్లు కలిసి జీవించిన తర్వాత, 2016లో జూలీ అకస్మాత్తుగా మాయమైంది.ఆమె పశ్చిమ దేశాలకు (ట్రినిడాడ్ & టొబాగో) వెళ్లి, తరువాత భారత్కి తిరిగి వచ్చి ఆశ్రమాల్లో నివసించడం ప్రారంభించింది.2026 నాటికి, 70 ఏళ్ల వయసు దాటిన మటుక్నాథ్ తన గ్రామంలో ఒంటరిగా జీవిస్తున్నాడు.కోల్పోయినవి: ఉద్యోగం, సామాజిక గౌరవం, కుటుంబం --- చివరికి తన కోసం అన్నీ త్యాగం చేసిన ఆ ప్రేమ కూడా. ఇప్పుడు అతనికి మిగిలింది --- జ్ఞాపకాలు మాత్రమే.

# వరంగల్‌లో.. ఘనంగా హజ్రత్ అబ్దుల్ ఖాసిం షహీద్ గంధం,ఉర్సు ఉత్సవాలు

**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 17**
ఖిలా వరంగల్ రోడ్డులోని హజ్రత్ అబ్దుల్ ఖాసిం షహీద్ (రహ్మతుల్లలై) దర్గా షరీఫ్‌లో ఉర్సు మరియు గంధం ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.రాత్రి మగ్రిబ్ నమాజ్ అనంతరం గంధం,గిలాఫ్,గులాబ్ పూవులు,పువ్వుల చాదర్‌ను సమర్పించారు. ఈ కార్యక్రమం ఖిలా వరంగల్ ఈద్గా అధ్యక్షుడు యం.ఎ.జబ్బార్ ఆధ్వర్యంలో జరిగింది.దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ హిలాలుద్దీన్ అల్ మరూఫ్ నవీద్ బాబా మషూక్ ఎ రబ్బానీ పీఠాధిపతి ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్సవాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎం.ఏ.జబ్బర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని,వచ్చే ఏడాది మరింత పెద్ద ఎత్తున చేపడతామని తెలిపారు. ఉరుసు ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్నదాన లంగర్ ఏర్పాటు చేశారు.వాలి అల్లాహ్ దీవెనలు, ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ మాషూక్,మీర్జా హసేన్ అలీ బెగ్,చాంద్ పాషా, మహమ్మద్ అలీ,సర్వార్ గాజీ తదితరులు పాల్గొన్నారు.

# గొంతునులిమి భార్య హత్య ఇస్రో మాజీ ఉద్యోగి అరెస్ట్

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ ఉద్యోగి ఒకరిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరులోని తమ అపార్ట్‌మెంట్‌లో భార్యను గొంతునులిపి హత్య చేశారనే కారణంగా ఈ అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. నిందితుడుని 65 ఏళ్ల నాగేశ్వరరావుగా గుర్తించారు. అవలహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బొమ్మెలహళ్లి ఏరియాలో ఉంటున్న నాగేశ్వరరావు తన భార్య సంధ్యశ్రీని టవలుతో గొంతు నులిమి హత్య చేశారని, ఘటనా స్థలిలోనే ఆయనను కస్టడీలోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, నిందితుడు తీవ్ర మానసిక ఒత్తిడితో ఉన్నారని, చికిత్స కూడా తీసుకుంటున్నారని తెలుస్తోంది. మొదట తన భార్యను చంపి తాను కూడా చనిపోవాలని ఆయన ఎ÷–లాన్ చేశారని, ప్రస్తుతానికి వేరే ప్రధాన కారణమేదీ కనిపించడం లేదని డీసీపీ (వైట్‌ఫీల్డ్) సైదులు తెలిపారు. హత్య అనంతరం నిందితుడు అపార్ట్‌మెంట్ నుంచే ఆ సమాచారాన్ని తెలిసిన వ్యక్తికి చెప్పడంతో పోలీసులకు సమాచారం వెళ్లినట్టు తెలుస్తోంది. అవలహళ్లి పోలీసు బృందం ఘటనా స్థలికి చేరుకుని సంధ్యశ్రీ హత్యను ధ్రువీకరించింది. రావును కస్టడీలోకి తీసుకుంది. కాగా, ఈ దంపతులకు ఒక కుమార్తె ఉన్నారు. అమెరికాలో ఉంటున్న ఆమెకు పోలీసులు సమాచారం తెలియజేశారు. ఈ ఘటనను హత్య కేసుగా నమోదు చేసి విచారణ చేపట్టారు.

# పాకిస్థాన్‌కు 'జల' గండం

- రావి నది నీటిని నిలిపివేయనున్న భారత్
- తుది దశకు చేరిన షాపుర్‌కండి బ్యారేజీ నిర్మాణం
- మార్చి 31 నాటికి ప్రాజెక్టు పూర్తి
- కశ్మీర్, పంజాబ్ రైతులకు సాగునీటి సరఫరా
- సింధు జలాల ఒప్పందం నేపథ్యంలో భారత్ కీలక నిర్ణయం



**భారతీయ వెలుగు న్యూఢిల్లీ ప్రతినిధి**
పాకిస్థాన్‌కు దశాబ్దాలుగా వెళ్తున్న రావి నది మిగులు జలాలను పూర్తిగా నిలిపివేసేందుకు భారత్ కీలక చర్యలు చేపట్టింది. పంజాబ్–జమ్మూ కశ్మీర్ సరిహద్దులో నిర్మిస్తున్న షాపుర్‌కండి బ్యారేజీ నిర్మాణం తుది దశకు చేరుకుందని, మార్చి 31 నాటికి ఇది పూర్తవుతుందని జమ్మూ కశ్మీర్ జలవనరుల శాఖ మంత్రి జావేద్ అహ్మద్ రాణా ప్రకటించారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రావి నది నుంచి పాకిస్థాన్‌కు వెళ్లే నీరు పూర్తిగా ఆగిపోనుంది.
ఈ బ్యారేజీ ద్వారా నిల్వ చేసిన నీటిని జమ్మూ కశ్మీర్‌లోని కరవు పీడిత ప్రాంతాలైన కతువా, సాంబా జిల్లాల్లోని 32,173 హెక్టార్ల వ్యవసాయ భూములకు అందించనున్నారు. దీంతో పాటు పంజాబ్‌లోనూ 5,000 హెక్టార్లకు ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 206 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా జరగనుంది. ఇప్పటివరకు భారత్ వినియోగించుకోని ఈ నీరు వృథాగా పాకిస్థాన్‌కు వెళ్తోందని, ఇకపై దానిని మన రైతుల ప్రయోజనాల కోసం వాడుకుంటామని మంత్రి రాణా స్పష్టం చేశారు.
1960 నాటి సింధు జలాల ఒప్పందం ప్రకారం రావి నదిపై భారత్‌కు పూర్తి హక్కులు ఉన్నాయి. వాస్తవానికి ఈ ప్రాజెక్టుకు 1982లోనే నాటి ప్రధాని ఇందిరా గాంధీ శంకుస్థాపన చేసినా.. పంజాబ్, జమ్మూ కశ్మీర్ మధ్య వివాదాల కారణంగా దశాబ్దాలుగా నిలిచిపోయింది. 2018లో కేంద్రం జోక్యంతో పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ పట్ల కఠినంగా వ్యవహరించాలనే వ్యూహంలో భాగంగానే భారత్ ఈ ప్రాజెక్టును వేగవంతం చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# లెజెండ్ ఎర్రబెల్లి.. ఏడవకుండా ఉండాల్సింది!



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
ఎర్రబెల్లి దయాకర్ రావు.. ఏడ్చారు. ఈ రాజకీయాలు చేయాలా వద్దా అని కన్నీరు పెట్టుకున్నారు. ఆయన ఏడుపు చూసి చాలా మంది జాలిపడ్డారు. కొంత మంది పాపం అనుకున్నారు... కానీ ఆయన చేసిన రాజకీయాలను గుర్తు చేసుకున్నవారు మాత్రం తడవకుండా.. కనీసం బాల్క సుమన్ చేసినట్లుగా అయినా రాజకీయం చేసి ఉండాల్సిందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ఆయన గత చరిత్ర అంత ఘనంగా ఉంది మరి.
రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో కేసీఆర్ కంటే మాస్ లీడర్ దయన్న. వరంగల్ జిల్లాలో టీడీపీ తరపున కనిపించే ఏకైక విగ్రహం ఆయనదే. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి మాస్ లీడర్ గా ఎదిగారు. ఆయన ఇమేజ్ ఎలా ఉండేదంటే.. కేసీఆర్ ఉద్యమం ప్రారంభించి ఉపఎన్నికలతో సెంటిమెంట్ ను ఆకాశానికి తీసుకెళ్లిన సమయంలో.. కాంగ్రెస్‌తో చాలెంజ్ చేసి ఉపఎన్నికలు తెస్తే.. టీడీపీ తరపున పోటీ చేసిన ఆయన ఎంపీగా గెలిచారు. అసలు పోటీ అంతా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఉందని అనుకున్నారు. కానీ దయన్న గెలిచి చూపించారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా ఆయన హవా తగ్గలేదు. 2014లో వరంగల్ జిల్లాలో ఉద్యమం ఎలా ఉండేదో అందరికీ తెలుసు. టీడీపీపై ఆంధ్రా పార్టీ ముద్ర వేసినా సరే దయాకర్ రావుతో పాటు ధర్మారెడ్డిని గెలిపించుకున్నారు. అలాంటి ఇమేజ్ ఆయన సొంతం. కానీ ఇప్పుడు ఆయన కన్నీరు పెట్టుకుంటున్నారు. ఓ ఇరవై ఆరేళ్ల ..రాజకీయం తెలియని యువ నేత చేతిలో పరాజయం పాలవడమే కాకుండా.. కన్నీరు పెట్టుకుంటున్నారు. ఎర్రబెల్లి జీవితంలో తొలి సారి ఓడిపోయారు. ఆయన చరిత్రతో పోలిస్తే అదేమి పెద్ద ఓటమి కాదు. మళ్లీ గెలవగలరు..కానీ ఇలా.. మున్సిపాలిటీని గెలిపించినా.. ఓడిపోయి ఏడవడం మరీ చిన్నతనంగా ఉంది.
ఆయన రాజకీయం అంతా ఏమైపోయిందో అని .. ఆయనను మొదటి నుంచి చూసిన వాళ్లు ఫీలవుతున్నారు. రాజకీయాల్లో ఉండాలా వద్దా అని ఎర్రబెల్లి ఫీలవుతున్నారు. ఇదే తరహా ఏడుపులతో రాజకీయం చేయాలనుకుంటే ఆయన రిటైరవడమే మంచిదన్నది చాలా మంది అభిప్రాయం. ఇలా ఏడ్చి ప్రజల సానుభూతి పొందుదామని వ్యూహం అయితే మాత్రం ఇంకా అసలు ఆలోచించాల్సిన పని లేదు. ఆయన దగ్గర రాజకీయం అంతా అయిపోయినట్లే.

# మెదక్ జిల్లా కలెక్టర్ కు జైలు శిక్ష

- 6 నెలల జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు
- శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా
- విధించిన తెలంగాణ హైకోర్టు
- భూవివాదాన్ని క్షేత్ర స్థాయిలో విచారించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ కు హైకోర్టు ఆదేశం
- గడువు ముగిసినా ఎలాంటి చర్యలు తీసుకోని కలెక్టర్
- కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ శిక్ష విధించిన హైకోర్టు




**భారతీయ వెలుగు హైదరాబాద్ ప్రతినిధి**
భూ వివాదానికి సంబంధించిన కేసులో న్యాయస్థానం ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారనే ఆరోపణలపై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు తెలంగాణ హైకోర్టు భారీ షాక్ ఇచ్చింది. కోర్టు ధిక్కరణ కేసులో ఆయనకు 6 నెలల జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా కూడా విధించింది. ఉన్నత స్థాయి అధికారికి ఇలాంటి శిక్ష పడటం రాష్ట్రవ్యాప్తంగా అధికార వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది. తెలంగాణ రాష్ట్రంలో అవినీతికి పాల్పడుతున్న అధికారులను పూర్తిగా భర్తల చేయాలని ప్రజల కోరుతున్నారు ఇలాంటి శిక్షలు పడితేనే అవినీతి చేయాలంటే వెనకంజ వేసే విధంగా శిక్షలు ఉండాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కి విజ్ఞప్తి చేస్తుంది. ప్రజా ప్రతినిధులను సైతం తప్పు చేస్తే శిక్షించే విధంగా చట్టాలు రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు ఆ చట్టాలు లేకపోవడమే ప్రజాప్రతినిధుల ఆడింది ఆట పాడిందే పాటగా కొనసాగిస్తున్నారని ఎలాంటి భయానక ఆయన వాతావరణం లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. న్యాయస్థానాలు ఎవరికి తలగ కుండా తీర్పులను ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి న్యాయమూర్తులు ఉంటే ప్రజలకు న్యాయం దక్కుతుందని తమ ఆవేదనలను వ్యక్తం చేశారు. ఇక్కడ అన్యాయం దొరకకపోతే న్యాయస్థానమే దిక్కు అని కోర్టులను ఆశ్రయిస్తున్నామని తమ ఆవేదనను తెలిపారు ఇలాంటి న్యాయమూర్తులు ఉంటేనే ప్రజలకు నిజమైన తీర్పు వస్తుందని మనోభావాన్ని వ్యక్తం చేశారు.

# ఆకాశంలో నెలవంక దర్శనం.. నేటి నుంచే రంజాన్



ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభం కానుంది. సౌదీ అరేబియాలో నెలవంక కనిపించినట్లు మతపెద్దలు తెలిపారు.
అయితే రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది. గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించిన విషయం తెలిసిందే.
ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్ర పండుగా భావించే రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభం కానుంది. పవిత్ర మక్కా మసీదు నెలకున్న సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం ఇవ్వడంతో రేపటి నుంచి అధికారికంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ప్రకటించారు. అలాగే సౌదీ సుప్రీం కోర్టు కూడా రంజాన్ ప్రారంభాన్ని ధృవీకరించింది. భారత్ లో సౌదీ ప్రకటనను అనుసరిస్తారు కాబట్టి ఇక్కడ కూడా రంజాన్ మాసం ప్రారంభం అయినట్టుగా భావించవచ్చు. ఇక రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.మరోవైపు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉపవాసాలు పాటించే ఉద్యోగుల సౌకర్యార్థం సాయంత్రం 4 గంటలకే విధులు ముగించుకునేలా అనుమతి ఇచ్చింది. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ఈ మేరకు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించింది. తాజా నిర్ణయంతో ఈ నెల 19వ తేదీ నుంచి వచ్చే నెల 20 వరకు ముస్లిం ఉద్యోగులు తమ విధులను సాయంత్రం 4 గంటలకే ముగించుకునే అవకాశం ఉంటుంది. ఇక ప్రభుత్వ నిర్ణయంపై ముస్లిం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ, దోతీ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన "మెపా" తెలంగాణ రాష్ట్ర కమిటీ

- శుభకార్యక్రమాలతోనే ఐక్యత
- పులి దేవేందర్ ముదిరాజ్
- పొన్నం రాజు ముదిరాజ్.

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 18**
మున్సిపాలిటీ 12 వార్డ్ ( రాజపల్లె) కు చెందిన మెపా కమిటీ సభ్యులు ముత్యం కిరణ్ ముదిరాజ్ ల సౌజన్య ముదిరాజ్ దంపతుల కూతురు ఆద్విక, కుమారుడు ఆశ్రీత్ ముదిరాజ్ ల నూతన వస్త్ర,ఫల పుష్పాలంకరణ, దోతీ మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ ల రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు లతో పాటు ముదిరాజ్ బంధువులు, కుటుంబ సభ్యులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. శుభ కార్యక్రమాలలో పాల్గొనడం వలన మనలో ఐక్యత వస్తుందని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ..
ముదిరాజ్ ల ఆనందాలను, కష్టాలను పంచుకునే వేదికగా మెపా ఉంటుందని ఈ సందర్భంగా రాజపల్లె కు మెపా తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు,కుటుంబ సభ్యులు ముత్యం ఐలయ్య యమున,కిషోర్ స్వప్న లతో పాటు ముత్యం భూమయ్య, పొన్నం కుమారస్వామి, ముత్యం కార్తీక్,పొన్నం అశోక్, పిట్టల రాజు అనిత,ఆళ్ల నరేష్, చింతకాయల మహేందర్, లింగగిరి సర్పంచ్ మెడబోయిన కుమార్, కేశవులు పొన్నం కృష్ణ,రేగుల నరసింహరాములు, పొన్నం వేణు, పొన్నం సదానందం, ఓరుగంటి సంతోష్ లతో పాటు బంధువులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
గురువారం ఫిబ్రవరి 19, 2026

# జనంలో షర్మిల.. ప్యాలెస్‌లో జగన్

**భారతీయ వెలుగు తిరుపతి ప్రతినిధి**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన మార్పు కనిపిస్తోంది. తక్కువ ఓటు బ్యాంకు, నామమాత్రపు ప్రజాబలం ఉన్నప్పటికీ, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిరంతరం జనంలో ఉంటూ ఉనికిని చాటుకుంటున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఉపాధి హామీ విధానం పేదల పొట్ట కొట్టేలా ఉందంటూ ఆమె చేస్తున్న ఉపాధి హామీ రక్షణ యాత్ర జిల్లాల్లో చర్చకు దారితీస్తోంది. అనంతపురంలోని బండ్లపల్లి నుంచి ప్రారంభమైన ఆమె పర్యటనలు, ఎన్డీఏ ప్రభుత్వ విధానాలపై ఆమె చేస్తున్న పోరాటం, క్షేత్రస్థాయిలో ఆమె పట్టుదలను ప్రతిబింబిస్తున్నాయి.



### పోరాటంలో షర్మిల దూకుడు.. అసెంబ్లీకి జగన్ దూరం!

షర్మిల ఒకవైపు ప్రజా సమస్యలపై గొంతెత్తుతుంటే, మరోవైపు 40 శాతం ఓటు బ్యాంకు ఉందని చెప్పుకునే వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మాత్రం జనంలోకి రావడానికి వెనకాడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రధాన ప్రతిపక్ష హోదా లేదన్న సాకుతో వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీని బహిష్కరించడం, ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే అవకాశాన్ని వదులుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లోనే అసహనాన్ని పెంచుతోంది. అసెంబ్లీలో గళం విప్పాల్సింది పోయి, కేవలం ప్రెస్ మీట్లకే పరిమితం కావడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ గ్రాఫ్ పడిపోతోందనే ఆందోళన నెలకొంది.

### జగన్‌కు బీజేపీ భయం

జగన్ మౌనం వెనుక మరో కోణం కూడా వినిపిస్తోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఎక్కడ ఇబ్బందులు వస్తాయోనన్న భయంతోనే ఆయన సైలెంట్‌గా ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని షర్మిల చేస్తున్న విమర్శలు సామాన్య జనంలోకి వెళ్తున్నాయి. ఉపాధి హామీ వంటి సున్నితమైన అంశంపై జగన్ స్పందించకపోవడం, ఆ ఖాళీని షర్మిల భర్తీ చేస్తూండటం మార్పును సూచిస్తోంది.

### జగన్ కంటే షర్మిలే బెటర్ అనే భావన మొదలైతే?

ఇలాగే మరో ఏడాది పాటు జగన్ జనానికి దూరంగా ఉండి, షర్మిల నిరంతరం పోరాటాలు సాగిస్తే.. వైసీపీ అభిమానుల్లో సైతం జగన్ కంటే షర్మిలే బెటర్ అనే అభిప్రాయం బలపడే అవకాశం ఉంది. ఒకసారి అభిమానులు తమ నాయకత్వాన్ని మార్చుకోవాలని భావిస్తే, అది ఏపీ రాజకీయాల్లో పెను మార్పులకు నాంది అవుతుంది. ఆ తర్వాత షర్మిల చేసే పొలిటికల్ మ్యాజిక్ వైసీపీ ఉనికినే ప్రశ్నార్థకం చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

# “భారతీయ వెలుగు” వార్తకు స్పందించిన అధికారులు

**– మానవతా దృక్పథంతో వెంటనే చర్యలు**



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/రాజమహేంద్రవరం):**
“భారతీయ వెలుగు” దినపత్రికలో మంగళవారం “రేషన్ దుకాణాల వైపు కన్నెత్తి చూడని అధికారులు” వార్తకు సంబంధిత అధికారులు స్పందించారు. బుధవారం అనపర్తి మండలంలో గల 39 రేషన్ డిపో డీలర్లు తో సమావేశం ఏర్పాటు చేసి రేషన్ డిపోకు సంబంధించిన నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించినట్టు కొంతమంది డీలర్లు వెల్లడించారు. వృద్ధులు, వికలాంగులకు ఇంటికి తీసుకెళ్లి రేషన్ ఎందుకు ఇవ్వడం లేదని ముఖ్యంగా ఏడవ వార్డు (ఎనిమిదో నెంబర్) డీలర్ ను ప్రశ్నించినట్టు తెలిసింది. వచ్చే నెల నుండి అటువంటి తప్పులు జరిగితే ఊరుకునేది లేదని డీలర్లను హెచ్చరించినట్టు తెలిసింది.అంతేకాక నాలుగు నెలలుగా రేషన్ ఇవ్వకపోతే కార్డు రద్దై పెన్షన్ కోల్పోతే పరిస్థితి ఏమిటని డీలర్లను ప్రశ్నించినట్టు తెలిసింది.మానవతా దృక్పథంతో వెంటనే స్పందించిన సంబంధిత అధికారులకు ఈసందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# యూపీఐ లావాదేవీలు రూ. 1000 దాటితే ఛార్జీలు కట్ అవుతాయా?

- ఎన్‌పీసీఐ క్లారిటీ ఇదే!
- మనదేశంలో ప్రస్తుతం యూపీఐ ద్వారా చెల్లింపుల సేవలు ఎక్కువగా అయ్యాయి.
- ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది లిక్విడ్ క్యాష్ బదులుగా ఈ సేవలనే ఎంచుకుంటున్నారు.
- ఎక్కడికి వెళ్లినా యూపీఐ సర్వీసులు అందుబాటులో ఉంటున్నాయి.
- చిన్న కిరాణా కొట్టు నుంచి పెద్ద మాల్స్ వరకు యూపీఐ సేవలు పెద్ద ఎత్తున నిర్వహించడంతో సులభంగా ఈ డిజిటల్ చెల్లింపుల పెరిగిపోయాయి.




**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
అయితే మన దేశంలో యూపీఐ వినియోగం ఎక్కువగా పెరగడంతో రోజు కొన్ని లక్షల మంది లావాదేవీలు జరపడంతో ఇక వెయ్యి రూపాయలు దాటితే యూపీఐ ద్వారా సర్వీస్ ఛార్జీలు వసూలు చేస్తారంటూ ఓ వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. అయితే దీనిపై ఎన్‌పీసీఐ స్పందించింది. వ్యక్తుల మధ్య.. వ్యక్తులు, వ్యాపారం మధ్య జరిగే లావాదేవీలకు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదని సమాచారం. ఇలాంటి వార్తను నమ్మకూడదు అని చెబుతోంది.ప్రస్తుతం డిజిటల్ ఇండియా యుగంలో చాలా మంది యూపీఐ చెల్లింపులపైనే ఆధారపడ్డారు. ఎక్కువగా గతంలో లిక్విడ్ క్యాష్ ఉపయోగించడం వల్ల సమస్య కూడా ఏర్పడేది. చేతిలో ఫోన్ ఉంటే చాలు ఎక్కడైనా వెళ్లి షాపింగ్ సులభంగా చేయవచ్చు. రవాణా, షాపింగ్ ఇది కేవలం ఈ యూపీఐ లావాదేవీలతో జరిగిపోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ వార్త వైరల్ అవుతూ వస్తుంది. అయితే కేవలం సాధారణ కష్టమర్లకు బ్యాంకు ఖాతా నుంచి మరో బ్యాంకు ఖాతాకు డబ్బు పంపించినంత మాత్రానా ఈ ఛార్జీలు వసూలు చేయావని ఎన్‌పీసీఐ తెలిపింది. అయితే ఈ గందరగోళానికి ప్రధాన కారణం పేటీఎం అమెజాన్ లేదా ఫోన్ పే వాలెట్‌లో డబ్బును రీఛార్జ్ చేస్తే దుకాణా దారుడికి రెండు వేల కంటే ఎక్కువ చెల్లింపులు చేస్తే రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దాన్ని కస్టమర్ భరించరని గుర్తుంచుకోవాలి . ఇది బ్యాంకు కంపెనీ మధ్య జరుగుతోంది.ఇంక చాలామందికి ప్రతిరోజు యూపీఐ ద్వారా గరిష్టంగా లక్ష వరకు లావాదేవీలు చేసే అవకాశం ఉంది.కొన్ని ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు మాత్రం ఐదు లక్షల వరకు చెల్లించవచ్చు.అయితే ప్రధానంగా మీరు యూపీఐ ద్వారా లావాదేవీలు చేసినప్పుడు పిన్ ఎవరితో షేర్ చేసుకోవద్దు.
మోసానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.

# జిల్లా కలెక్టర్, ఎస్పీ లను మర్యాద పరిచయం



**– మున్సిపల్ పీఠంపై కొలువుదీరిన గడ్డం అనన్య భేటీ**



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో, హైదరాబాద్, ఫిబ్రవరి:18,**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా లను వికారాబాద్ మునిసిపల్ ఛైర్పర్సన్ గా నియమితులు అయిన గడ్డం అనన్య బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన సందర్భంగా వికారాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, రెబల్ కౌన్సిలర్ శ్రీకాంత్, యువ కౌన్సిలర్ రాకేష్ లు జిల్లాకలెక్టర్ ప్రతిక్ జైన్ ను కలెక్టర్ కార్యాలయంలో, ఎస్పీ స్నేహా మెహ్రా ని జిల్లా పోలీసు కార్యాలయంలోని ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసినారు. వికారాబాద్ పురపాలక సంఘం నూతన చైర్ పర్సన్ గడ్డం అనన్య
ఈసందర్భంగా ఎస్పీ స్నేహా మెహ్రా మాట్లాడుతూ...రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సమాజం కోరుకుంటున్న సందర్భం లో గడ్డం అనన్య చిన్న వయసులో రాజకీయ రంగంలోకి ప్రవేశించడం సంతోషకరం. రాష్ట్రంలోనే అతి పిన్న వయసులోనే అనన్య వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కావడం నేటి మహిళా లోకానికి ఆదర్శమని ఎస్పీ అభినందించారు.

# మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్ రద్దు

**– ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కీలక నిర్ణయం**
**– మహారాష్ట్ర ప్రభుత్వం విద్య ,ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లిం లకి 5% రిజర్వేషన్ రద్దు**





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/హైదరాబాద్, ఫిబ్రవరి:18,**
మహారాష్ట్ర ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ లను రద్దు చేసింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రభుత్వం విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లిం లకు గత ప్రభుత్వాలు అమలు పర్చిన 5% రిజర్వేషన్ లను అధికారికంగా రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వెనుక ఉన్న న్యాయపరమైన చరిత్ర, కోర్టు తీర్పులు ఇప్పుడు మళ్లీ ప్రధాన చర్చగా మారాయి. రిజర్వేషన్ ప్రారంభం 2014 జూలైలో అప్పటి కాంగ్రెస్, ఎన్సీపీ ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా ముస్లింలకు 5% రిజర్వేషన్ ప్రకటించింది.తరువాత అదే నిర్ణయం మహారాష్ట్ర అసెంబ్లీలో బిల్లుగా ప్రవేశపెట్టి ఆమోదం పొందింది. ప్రభుత్వం వాదన ప్రకారం, కొన్ని ముస్లిం వర్గాలు సామాజికంగా విద్యాపరం గా వెనుకబడి ఉన్నాయని పేర్కొంది. బాంబే హైకోర్టు తీర్పులు 2014 తర్వాత ఉద్యోగాల్లో రిజర్వేషన్‌పై హైకోర్టు స్టేవిధించింది.విద్యలో మాత్రం వెనుకబడిన వర్గాలకు తాత్కాలిక అనుమతి ఇచ్చింది. ప్రభుత్వం సమర్పించిన డేటా సరిపోదని, శాస్త్రీయ ఆధారాలు అవసరమని కోర్టు అభిప్రాయపడింది. దీంతో ఈ రిజర్వేషన్ పూర్తి స్థాయిలో అమలుకాకుండా న్యాయపరమైన వివాదాల మధ్యే కొనసాగింది. సుప్రీం కోర్టు గత వైఖరి మతాధారిత రిజర్వేషన్ పై భారత రాజ్యాంగం ప్రకారం కేవలం మతం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వడం క్లిష్టమని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో సూచించింది. “బ్యాక్ వార్డ్ నెస్” అంటే సామాజిక, విద్యా, ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా వర్గాలను గుర్తించాలి అని స్పష్టం చేసింది. ముస్లింలు ఇతర మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్ ఇవ్వాలంటే, వారు నిజంగా వెనుకబడిన వర్గాలుగా నిరూపించే డేటా అవసరమని గత తీర్పుల్లో వ్యాఖ్యానించింది.మొత్తం మతాన్ని ఒకే వర్గంగా తీసుకుని రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగ పరంగా సవాళ్లకు దారి తీస్తుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం ముఖ్యాంశాలు: ఎస్ ఈ బిసి/ ఎస్ బిసి( ఏ ) కేటగిరీల కింద ఇకపై ముస్లింలకు కొత్త కుల ధృవపత్రాలు లేదా వాలిడిటీ సర్టిఫికెట్లు ఇవ్వరు. ఈ కోటాకు సంబంధించిన అన్ని పాత జి ఆర్ లు ఢ సర్క్యులర్లు రద్దు అయ్యాయి.చట్టపరమైన స్పష్టత కోసం, కోర్టు వివాదాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం చెబుతోంది. రాజకీయ – ప్రతిస్పందనలు:
కాంగ్రెస్ ఎంపీ వర్షా గైక్వాడ్ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, “సబ్కా సాథ్ సబ్కా వికాస్” నినాదానికి ఇది విరుద్ధమని అన్నారు. ముస్లిం సమాజ హక్కులకు ఇది పెద్ద దెబ్బ అని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా చర్చ: ఈ నిర్ణయం తర్వాత మైనారిటీ హక్కులు, రిజర్వేషన్ పరిమితులు, రాజ్యాంగ సమానత్వం వంటి అంశాలపై మళ్లీ పెద్ద చర్చ మొదలైంది. భవిష్యత్తు లో ఈ అంశం సుప్రీంకోర్టు వరకు వెళ్లే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కోర్టుకు వెళ్తే ఏమవుతుంది ? అంతకు ముందు కోర్ట్ ఏమి చెప్పిందో ఇప్పుడు అదే చెపుతుంది. న్యాయ సవాళ్లు ఉంటే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవటంలో తప్పే లేదు, ప్రస్తుతం వచ్చిన సమాచారాన్ని బట్టి ప్రభుత్వం ముందుగా అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్ ద్వారా అమలు ఆపింది. తర్వాత అసెంబ్లీలో అధికారికంగా రద్దు చేసే చట్టం తీసుకురావచ్చు, ఇది లీగల్‌గా సేఫ్ స్టెప్ అవుతుంది. పాత చట్టం ఇంకా స్టాట్యూట్ బుక్‌లో ఉంటే, కోర్టులో ఎవరైనా “ఇది ఇంకా చట్టం ఉంది” అని వాదించవచ్చు. అందుకే కొత్త ప్రభుత్వం సాధారణంగా రిపీల్ బిల్ తీసుకువస్తుంది. ఈ ప్రభుత్వానికి అసెంబ్లీ లో మెజారిటీ ని బట్టి రేపల్ చట్టం తీసుకొని రావటము, పాస్ చేయటము కష్టమే కాదు. ప్రజలు అధికారము కట్టబెడితే ఇలాంటి సంస్కరణలు తేవాలి అనే అభిప్రాయాలు వెలుబడు తున్నాయి.

# తమ్మిరెడ్డి,జియ్యన్న రెడ్డి ని సత్కరించిన ఎమ్మెల్యే



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి అనపర్తి):**
బి ఆర్ అంబేద్కర్ జిల్లా బిజెపి కిసాన్ మార్చ అధ్యక్షునిగా నియమితులైన చింతా తమ్మిరెడ్డి, అనపర్తి నియోజకవర్గం బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ గా నియమితులైన కర్రి జియ్యన్న రెడ్డి ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.తమ నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి చింతా తమ్మిరెడ్డి, కర్రి జియ్యన్న రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలమూరు సొసైటీ చైర్మన్ సత్తి సత్యనారాయణరెడ్డి, సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని, సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# “అంబటి”ని మర్యాదపూర్వకంగా కలిసిన “సత్తి”

**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/రాజమహేంద్రవరం):**
ఇటీవల అరెస్ట్ అయిన మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాపునేత అంబటి రాంబాబు కు బెయిల్ మంజూరు కావడంతో బుధవారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుండి విడుదల కావడం జరిగింది. ఈ సందర్భంగా రాజానగరం మాజీ ఎమ్మెల్యే,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ఇంటి వద్ద అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.అనపర్తి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రాజమహేంద్రవరం తరలి వెళ్లి అంబటి రాంబాబుకు సంఘీభావం తెలిపారు.



# ఫిబ్రవరి 19న చలో వికారాబాద్ ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి శోభాయాత్ర




ఫిబ్రవరి 19న హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని వికారాబాద్ పట్టణంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందు పరిషత్ జిల్లా భాద్యులు ప్రశాంత్ తెలిపారు. హిందూ బంధువు లందరు కులాలను పక్కలపెట్టి రాజకీయ పార్టీలకు అతీతంగా నేను హిందూవును, ఇది నా బాధ్యత అనుకోని ఒక్కో కార్యకర్త పది మంది సనాతన ధర్మ భద్దులను, కార్యకర్తలను తీసుకువచ్చి విజయవంతం చేయగలరని కోరారు.
స్థలం/సమయం:– ఫిబ్రవరి 19న 2026 గురువారం మధ్యాహ్నం 3:30 గంటలకు వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి వీర హనుమాన్ మందిర్ నుండి ప్రారంభమై వికారాబాద్ పట్టణ ఎం ఆర్ పి పెట్రోల్ పంపు మీదుగా పెద్ద హనుమాన్ మందిర్ వరకు శోభాయాత్ర కలదు.
నోట్:– వికారాబాద్ చుట్టుపక్కల గ్రామంలో శివాజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించే హిందూ బంధువులందరు మధ్యాహ్నం వరకు పూర్తి చేసుకొని మధ్యాహ్నం 3 గంటల వరకు వికారాబాద్ ఆలంపల్లి వీర హనుమాన్ మందిర్ దగ్గరకు రాగలరని పిలుపునిచ్చారు.

# మన అధ్యక్షురాలు రమాదేవికి ఆత్మీయ సత్కారం

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 18:**
మున్నూరుకాపు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (మన) నూతన అధ్యక్షురాలు ముడిచింతల రమాదేవి నగరానికి వచ్చిన సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు గోపిశెట్టి ప్రమోద్ నేతృత్వంలో సంఘం ప్రతినిధులు ఆమెను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తర అమెరికాలో మున్నూరుకాపు సమాజ ఏకీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇమ్మిగ్రేషన్, మ్యాట్రిమోనీ, సంపద నిర్మాణం, వ్యవస్థాపకత, పెట్టుబడి రంగాల్లో సభ్యులకు సహాయ సహకారాలు, సలహాలు సూచనలు అందిస్తున్నట్లు ఆమె వివరించారు. గత ఏడాది 60కి పైగా ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన వర్క్ షాప్ లకు మంచి స్పందన లభించిందని ఆమె పేర్కొన్నారు. మన సంస్కృతి పరిరక్షణలో భాగంగా సీతారామ కళ్యాణం, వనభోజనాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మన మాజీ అధ్యక్షుడు మాగంటి రమేష్, అనిల్ ముడిచింతల, ప్రొఫెసర్ సుంకరి రాంమూర్తి, డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, పుంజాల అలేఖ్య, లయన్ ఆకుల రవీందర్ రావు, వైల శ్రీనివాస్ రావు, ఆకుల రామారావు, లవంగాల అనిల్ కుమార్, మంగళారపు లక్ష్మణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్, :**
తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ , వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు. అజూతే.వశ్రీఖఅస్తుఖు.స్తశీజ.అఅ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆన్లైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆకాశంలో నెలవంక దర్శనం. రేపటి నుంచే రంజాన్

**భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18**

ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభం కానుంది. సౌదీ అరేబియాలో నెలవంక కనిపించినట్లు మతపెద్దలు తెలిపారు.

అయితే రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది. గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించిన విషయం తెలిసిందే.

ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్ర పండుగా



భావించే రంజాన్ మాసం రేపటి నుంచి ప్రారంభం కానుంది. పవిత్ర మక్కా మసీదు నెలకున్న సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం ఇవ్వడంతో రేపటి నుంచి అధికారికంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ప్రకటించారు. అలాగే సౌదీ సుప్రీం కోర్టు కూడా రంజాన్ ప్రారంభాన్ని ధృవీకరించింది. భారత్ లో సౌదీ ప్రకటనను అనుసరిస్తారు కాబట్టి ఇక్కడ కూడా రంజాన్ మాసం ప్రారంభం అయినట్టుగా భావించవచ్చు. ఇక రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.

మరోవైపు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉపవాసాలు పాటించే ఉద్యోగుల సౌకర్యార్థం సాయంత్రం 4 గంటలకే విధులు ముగించుకునేలా అనుమతి ఇచ్చింది. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ఈ మేరకు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించింది. తాజా నిర్ణయంతో ఈ నెల 19వ తేదీ నుంచి వచ్చే నెల 20 వరకు ముస్లిం ఉద్యోగులు తమ విధులను సాయంత్రం 4 గంటలకే ముగించుకునే అవకాశం ఉంటుంది. ఇక ప్రభుత్వ నిర్ణయంపై ముస్లిం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# కోర్టు ధిక్కరణపై హైకోర్టు ఆగ్రహం.. కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష...

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 18 భారతీయ వెలుగు**

కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గానూ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్దేశపూర్వకంగా కోర్టు ధిక్కరణకు పాల్పడినందుకు ఆయనకు 6 నెలల సాధారణ జైలు శిక్షతో పాటు 2,000 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చింది. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం బోనాల్ గ్రామ నివాసి లక్ష్మి అనే మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఈ విచారణ చేపట్టింది. ఒక భూ



వివాదంలో గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను కలెక్టర్ పట్టించుకోలేదని, అమలు చేయడంలో విఫలమయ్యారని ఆమె కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం కలెక్టర్ తీరును తప్పుబట్టింది. కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడం తీవ్రమైన విషయంగా పరిగణిస్తూ శిక్ష ఖరారు చేసింది. శిక్ష విధిస్తూనే, ఈ తీర్పుపై కలెక్టర్ పైకోర్టులో అప్పీలు చేసుకునేందుకు వీలుగా హైకోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది. అప్పటి వరకు శిక్ష అమలును వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలతో గ్రామ అభివృద్ధిలో ముందంజ....

**- రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్.....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి18 భారతీయ వెలుగు**

నూతనంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలలో గ్రామ అభివృద్ధి పథకంలో ముందంజలో నడిపిస్తున్న రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ (రాజు) కొల్చారం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ సంగమేశ్వర్ తెలిపారు.



బుధవారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో దోమల నివారణ కోసం నూతనంగా స్ప్రే పంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం దోమల నివారణ లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. అన్ని వార్డులో దోమల రాకుండా స్ప్రే చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే తాగునీరు, పారిశుద్ధ్యం తో పాటు, వీధి దీపాలు, గ్రామంలో సమస్య లేకుండా చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తుల జంగిడి పోచయ్య, మోహన్, రవి ముదిరాజ్, నెల్లి నరసింహులు, ఏసు, మధు, రామ్ దాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విప్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా ధనికుమార్ కు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్ర పటం బహుకరణ

**భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి మధిర, ఫిబ్రవరి 18.**

మధిర నూతన మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ గారిని మర్యాదపూర్వం కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్ర పటాన్ని బహుకరించి అభినందించిన గ్రేట్ ఇండియన్స్ యూత్ మరియు 22వ వార్డు కౌన్సిలర్ దారా నాగార్జున ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు యస్ ఆర్ కే నాగేంద్ర పల్లపు నాగరాజు పల్లపు గోపి వడ్డెర సంఘం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తమ్మిశెట్టి గణేష్ చింతల పురుషోత్తం పిక్కిలి సాంబ పల్లపు రాకేష్ రాయల శంకర్ పాల్గొన్నారు



# జీహెచ్ఎంసీ పౌర సేవలు ఇక ఒకే వేదికపై

**-- పౌర సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ 'మైక్యూర్' యాప్ ప్రారంభం**

**-- అన్ని పౌర ఫిర్యాదులకు ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫారం**

**-- సానిటేషన్ నుంచి టౌన్‌ప్లానింగ్ వరకు సేవలు అందుబాటులో**

**-- రియల్‌టైమ్ ట్రాకింగ్‌తో ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం**

**-- పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పాలనకు కొత్త అడుగు**

సాంకేతికత దన్నుగా నగర పాలనను మరింత బలోపేతం చేస్తూ, పౌర కేంద్రిత సేవలకు ప్రాధాన్యం ఇస్తూ జీహెచ్ఎంసీ 'మైక్యూర్' (వీఎజఖ=జు) యాప్‌ను ప్రారంభించింది. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ తన ఎక్స్ ఖాతా ద్వారా తెలిపింది. అప్లికేషన్ ప్రత్యేకతలను వెల్లడించింది.నగరంలోని పౌర సేవలను సులభతరం చేసి, ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయడమే ఈ యాప్ లక్ష్యమని అధికారులు తెలిపారు.

ఇప్పటివరకు అమల్లో ఉన్న 'మైజీహెచ్ఎంసీ' యాప్‌కు బదులుగా రూపొందించిన 'మైక్యూర్' యాప్ ద్వారా అన్ని పౌర ఫిర్యాదు సేవలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకొచ్చారు.

వినియోగదారులకు అనుకూలంగా రూపొందించిన ఇంటర్‌ఫేస్, ఫిర్యాదులపై తక్షణ స్థితిగతుల సమాచారం, పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం వంటి సదుపాయాలతో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పడమే లక్ష్యమని వెల్లడించారు.సానిటేషన్, వీధి దీపాలు, రహదారులు, కాల్వలు, టౌన్‌ప్లానింగ్ తదితర అంశాలపై పౌరులు నేరుగా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చు. వాటి పరిష్కార స్థితిని యాప్ ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకునే వీలుంటుంది.

ఫీల్డ్ స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయం సాధించేలా బ్యాక్‌ఎండ్ వ్యవస్థను అనుసంధానించామని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. కేంద్రీకృత డ్యాష్‌బోర్డ్ ద్వారా పర్యవేక్షణ సులభమవడంతో పాటు పనితీరు అంచనా వేయడంలో కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.

పౌర సేవలన్నింటినీ ఒకే డిజిటల్ వేదికపై సమీకరించే 'వన్ స్టాప్ సొల్యూషన్'గా ఈ యాప్ పనిచేస్తుందని, కార్యాలయాలకు ప్రత్యక్షంగా వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అధికారులు వివరించారు.నగర ప్రజలు 'మైక్యూర్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ సమస్యలను నమోదు చేసి వేగవంతమైన, పారదర్శక పరిష్కారానికి సహకరించాలని జీహెచ్ఎంసీ కోరింది.

ఈ యాప్ ఆండ్రాయిడ్ (గూగుల్ ప్లే స్టోర్), ఆపిల్ ఐఓఎస్ (యాప్ స్టోర్) వేదికలపై అందుబాటులో ఉంది.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు...

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో బుధవారం రోజున ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...

విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలక మైన దశ లకు, స్టూడెంట్స్ భవిష్యత్తుపై సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత దురలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. తద్వారా తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. తాను ఈ కాలేజీ పూర్వ విద్యార్థిగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కాలేజీకి అభివృద్ధికి పాటుపడుతున్నట్టు తెలిపారు. హై స్కూల్ కు పక్కా భవనం నిర్మిస్తున్నట్టు, త్వరలోనే పనులు పూర్తవుతాయని తెలిపారు. సుల్తానాబాద్ లోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కాలేజీకి సొంత భవనం నిర్మాణం కోసం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని, రూ .15 కోట్ల నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వ కాలేజీల్లో చదువులు చదివిన ఫ్యాకల్టీ ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్, డిఐఈఓ, కౌన్సిలర్లు మరియు ఉపాధ్యాయులు మరియు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల డిగ్రీ కళాశాల మహబూబాబాద్ లో మెగా మహిళా జాబ్ మేళా:



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 18**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో

స్థానిక ఇల్లందు బైపాస్ లో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కళాశాల భవనంలో మెగా మహిళా జాబ్ మేళా నిర్వహించబడును. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి.బిందు మాధురి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో విద్యావంతులైన మహిళలు 18 సంవత్సరాలు పైబడి, పదవ తరగతి ,ఇంటర్ , డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్ , పాలిటెక్నిక్, ఫార్మసీ, వృత్తి విద్య, నర్సింగ్ ఉత్తీర్ణత పొందినవారు, మరియు ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినిలు కూడా మన జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసే ఈ అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకొని మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పూర్తి వివరాలకు కింద పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు 9676985576,
8309802501,
9866442089.

## రైతుల కోసం పంటలకు ముందస్తుగా నీళ్లు విడుదల



**భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండా గ్రామంలో సంగం చెరువులోకి మలకపేట రిజర్వాయర్ 9వ ప్యాకేజీ నుండి రైతులకు ఇబ్బంది కాకుండా ముందస్తుగా నీటిని విడుదల చేసిన గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ దేవుని గుట్ట తండ సర్పంచ్ సుజాత కళ్యాణ్ నాయక్ మరియు ఇరిగేషన్ అధికారులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సంపద సృష్టే ధ్యేయంగా రాష్ట్ర బడ్జెట్

**●పేదరిక నిర్మూలనే ముఖ్యమంత్రి దార్శనికత**

**●విద్యా రంగానికి 11 శాతం కేటాయింపులు**

**●మెగా డీఎస్సీతో నిరుద్యోగులకు ఊరట**

**●వ్యవసాయం, గృహ నిర్మాణానికి పెద్దపీట**

**●సామాజిక న్యాయానికి అద్దం పట్టే కేటాయింపులు**

రాష్ట్ర బడ్జెట్ ఆదాయ వ్యయాల పట్టిక కాదని, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు దర్పణమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'సంపద సృష్టి' సిద్ధాంతం ద్వారానే పేదరికం లేని సమాజాన్ని నిర్మించగలమని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనుల కోసం 53,915 కోట్లు కేటాయించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. 2026-27 బడ్జెట్ ద్వారా రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ప్రశంసిస్తూ, విద్యా రంగానికి గతంలో ఎన్నడూ లేని విధంగా 36,107 కోట్లు అంటే మొత్తం బడ్జెట్‌లో 11 శాతం కేటాయించడాన్ని స్వాగతించారు. మెగా డీఎస్సీకి సంబంధించి 16,347 పోస్టుల నోటిఫికేషన్ ఇచ్చి 150 రోజుల్లోనే పారదర్శకంగా భర్తీ చేయడం ద్వారా వేల కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు.

తల్లికి వందనం పథకం లబ్ధిదారుల సంఖ్య గతంలోని 42 లక్షల నుండి నేడు 67.27 లక్షలకు పెరిగిందని, 8,745 కోట్లు ఆర్థిక భారం పెరిగినా పేద వర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. 45 విద్యా శాఖ యాప్‌లను ఒకే యాప్‌గా కుదించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి 53,752.12 కోట్లు కేటాయించి రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకున్నామన్నారు. గృహ నిర్మాణ రంగానికి కేటాయింపులను మూడు రెట్లు పెంచి 6,357 కోట్లు కేటాయించడం ద్వారా పేదల సొంతింటి కల సాకారం కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల కోసం ఏకంగా 91,000 కోట్లు కేటాయించడం ద్వారా సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపారని ముఖ్యమంత్రిని కొనియాడారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర విద్యా ప్రమాణాలు 3వ స్థానం నుండి 19వ స్థానానికి పడిపోయాయని, 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అట్టడుగు వర్గాల ఆశల వారధి, స్వర్ణాంధ్ర సాధనకు దిక్సూచి అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి సంపద సృష్టి మంత్రం, లోకేష్ విద్యా



సంస్కరణల కలయికతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని తెలిపారు. తల్లికి వందనం నుండి మెగా డీఎస్సీ వరకు ప్రతి పథకం సామాన్యుడి జీవితంలో వెలుగులు నింపుతూ విజన్ 2047 లక్ష్య సాధనలో దోహదపడుతుందని పేర్కొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 19, 2026

## వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల భవనానికి రంగులకల

– ప్రధానోపాధ్యాయులు సాంబయ్య



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 18**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల భవనానికి సిఎం శ్రీ నిధుల ద్వారా రంగులను బుధవారం నాలుగు మొదలు పెట్టారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల నిర్మాణ క్రమంలోనే సుమారుగా 15 సంవత్సరాల క్రితం వేసిన తర్వాత పాఠశాల భవనానికి రంగులు వేయలేరని సిఎంనిధుల ద్వారా కాంట్రాక్టు క్రమంలో పాఠశాల భవనానికి రంగులు కిటికీలకు తలుపులకు పాఠశాల పక్కనే ఉన్న మరుగుదొడ్ల భవనానికి కూడా రంగులువేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు పాఠశాల భవన నిర్మాణానికి సిఎం శ్రీనిధులు మంజూరు చేసిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియజేశారు

## పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఆర్థిక భరోసా -- చింతల విజయ వెంకట్రాం రెడ్డి



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 18**
గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ప్రముఖ సంఘసేవకులు, మెదక్ జిల్లా శివంపేటమండలంకొంతాన్‌పల్లి గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, తలారి నర్సింలు -- మౌనిక దంపతులకు పుట్టిన ఆడ బిడ్డ పుట్టిన సందర్భంగా రూ.5,000 మరియు బ్యాగరి సంతోష్ -- నందు కిషోర్ దంపతులకు ఆడ బిడ్డ పుట్టిన సందర్భంగా రూ.5,000లను సర్పంచ్ చింతల విజయ వెంకట్రామిరెడ్డి స్వంత నిధుల నుండిఅందజేశారు. ఆడపిల్లల భవిష్యత్తు భద్రత, విద్యాభివృద్ధి సమాన హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఈ సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస దీక్షలు గొప్పగా కొనసాగాలి...

- ఉపవాసదీక్షలతో మంథనిప్రాంతానికి మేలు జరుగాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని ఫిబ్రవరి 18**
రంజాన్ పవిత్ర మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో గురువారం నుంచి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాస దీక్షలు గొప్పగా కొనసాగాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరుకున్నారు. 30రోజుల పాటు ముస్లిం సోదరసోదరీమణులు ఉమ్మిసైతం మింగకుండా కఠోర ఉపవాస దీక్షలు చేస్తుంటారని, వారి ఉపవాస దీక్షలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా అల్లాతో అనుసంధానం కావాలని ఆయన కోరుకుంటున్నట్లు చెప్పారు. ఉపవాస దీక్షల ఫలితంగా మంథని ప్రాంతానికి మేలుజరుగాలని, రంజాన్ పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టబోయే ముస్లిం సోదరీసోదరీమణులకు మంథని నియోజకవర్గ ప్రజలు, కుటుంబసభ్యుల పక్షాన ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

## నామకరణ మహోత్సవంలో మంత్రి దామోదర్..





**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ వ్యక్తిగత సహాయకులు శ్రీధర్--నాగలక్ష్మి దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని పద్మశాలి భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, శ్రీధర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పాప (తన్విక) ను ఎత్తుకుని లాలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడిపిన మంత్రి వారిని దీవించారు. అలాగే ఈ కార్యక్రమంలో అందోలు–జోగిపేట మున్సిపల్ నూతన వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్ కౌశిక రాజశేఖర్, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు ప్రజాస్వామ్యంని ఖూనీ చేసిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ అక్రమం ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 18:**
క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంత్రి వివేక్ ఎంపీ వంశీకృష్ణ అనుచరులు కాంగ్రెస్ గుండాలు ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ క్యాడర్ పై దాడి చేసిన తీరు చాలా బాధాకరం వీరు తీరు చట్ట సభలను అగౌరవపరిచే విధంగా ఉందని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికను బిఆర్ఎస్ కి 14 మంది సభ్యుల మద్దతు ఉన్న కేవలం ఏడుగురు సభ్యుల మద్దతు ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రి వివేక్, తన కుమారుడు వంశీ పోలీసులను అడ్డుపెట్టుకొని చైర్మన్ ఎన్నికను వాయిదా వేస్తూ వీరు ప్రవర్తించిన తీరు అప్రజా స్వామీకంగా ఉందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యులను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించడం సభ్యుల ప్రమాణస్వీకారం సందర్భంగా మహిళా సభ్యులతో అసభ్యంగా ప్రవర్తించడం అత్యంత బాధాకరమైన పేర్కొన్నారు. సంబంధిత మంత్రి వివేక్ పై గవర్నర్ వెంటనే చర్యలు తీసుకుని భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు.
అపరాజస్వామికంగా అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన డిమాండ్ చేశారు. ఆర్జీ వన్ ఉపాధ్యక్షులు వడ్డపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పత్రిక సమావేశంలో కేంద్ర నాయకులు చెల్పూరి సతీష్, జావిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, దూట శేషగిరి, మొదుంపల్లి రాజేశం, ఉప్పులేటి తిరుపతి, కొండ్రా అంజయ్య, పల్లె సురేందర్, దిడ్డి లక్ష్మణ్, అడ్డగట్ల గోపి, కోయడ మల్లేష్, నూతి రాజ్ కుమార్, మచ్చ దేవేందర్, కళాధర్ రెడ్డి, భాస్కర్, మల్లారెడ్డి, కొప్పుల శ్రీనివాస్, ఎండి మజార్, అధిక సంఖ్యలో టీబీజీకే స్ శ్రేణులు పాల్గొన్నారు.

# వీధి దీపాల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 18:**
రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్, శివాజీ నగర్ ప్రాంతంలోని మసీద్ వద్ద గత కొంతకాలంగా వీధి దీపాలు పనిచేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, డివిజన్ కార్పొరేటర్ తిప్పారపు మానస శరత్ దృష్టికి వచ్చింది. ముఖ్యంగా రంజాన్ పుణ్య మాసంలో రాత్రి వేళల్లో నమాజ్‌కు వెళ్లే భక్తులు, స్థానిక మహిళలు, వృద్ధులు, చిన్నారులు భద్రతా పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన కార్పొరేటర్ వెంటనే స్పందించారు. ఈ సమస్యని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎటువంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకునేలా చొరవ చూపారు. వారి నిరంతర ప్రయత్నాల ఫలితంగా మసీద్ పరిసర ప్రాంతాల్లో కొత్తగా వీధి దీపాలు ఏర్పాటు చేసి, పాతవాటిని మరమ్మతులు చేయించారు. దీంతో రాత్రివేళల్లో వెలుతురు సమస్య పూర్తిగా తొలుగుతుందని, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆకుల అరుణ్, అంజాద్, అంకుష్, కాజా పాల్గొని, స్థానికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంలో ఈ విధంగా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడం అభినందనీయమని స్థానికులు కార్పొరేటర్ కి, పట్టణ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కార దిశగా అడుగులు వేయడం ద్వారా 39వ డివిజన్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కట్టుబడి ఉందని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది.

# ఆర్ టీ ఐ అప్లికేషన్‌కు 80 రోజులు గడిచినా స్పందన కరువు



**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట ఫిబ్రవరి 18..**
కరీంనగర్ జిల్లాలోని ఇల్లందకుంట మండలం పరిధిలోని కనగర్తి గ్రామంలో సమాచారం హక్కు చట్టం కింద దాఖలు చేసిన ఆర్‌టీఐ దరఖాస్తుకు 80 రోజులు గడిచినా స్పందన రాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కనగర్తి గ్రామానికి చెందిన మట్ట పవన్ రెడ్డి గ్రామ పంచాయితీకి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధుల మంజూరు, ఖర్చుల వివరాలు, అభివృద్ధి పనుల అంచనాలు, టెండర్ ప్రక్రియ, బిల్లులు, వౌచర్లు, లబ్ధిదారుల జాబితా, పనుల అమలు స్థితి తదితర అంశాలపై పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతూ సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం అధికారికంగా ఆర్‌టీఐ అప్లికేషన్‌ను గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమర్పించారు.
అప్లికేషన్ సమర్పించిన రోజునే రిసీవ్ కాపీ తీసుకున్నట్లు ఆయన తెలిపారు. చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం అందించాల్సి ఉన్నప్పటికీ, 80 రోజులు పూర్తయినా సంబంధిత కార్యాలయం నుంచి ఎటువంటి సమాధానం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.
చట్టపరమైన నిబంధనలు ఏమంటున్నాయి?
సమాచార హక్కు చట్టం ప్రకారం:
30 రోజుల్లోపు సమాచారం ఇవ్వాలి.
సమాచారం ఇవ్వకపోతే కారణాలు తెలియజేయాలి.
నిర్లక్ష్యం వహించిన అధికారిపై జరిమానా విధించే అధికారం సమాచారం కమిషన్‌కు ఉంది.
అయితే ఇప్పటివరకు ఎలాంటి లిఖితపూర్వక సమాధానం లేకపోవడం గమనార్హమని గ్రామస్తులు పేర్కొంటున్నారు.
ప్రజల డబ్బు -- ప్రజలకే సమాచారం
ప్రభుత్వ నిధులు ప్రజల పన్నుల రూపంలో సమకూరుతాయని, వాటి వినియోగంపై ప్రజలకు తెలుసుకునే హక్కు ఉందని మట్ట పవన్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి పనులపై పారదర్శకత లేకపోతే అనుమానాలు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. గ్రామంలో జరిగిన రహదారి నిర్మాణం, కాలువల మరమ్మతులు, భవన నిర్మాణాలు, స్ట్రీట్ లైట్లు, శుద్ధి నీటి పథకాలు వంటి పనులపై ఖర్చుల వివరాలు బహిరంగంగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.
తదుపరి చర్యలు
సమాచారం తక్షణమే అందజేయాలని, లేనిపక్షంలో మొదటి అప్పీల్ దాఖలు చేసి పై అధికారులను ఆశ్రయిస్తామని, అవసరమైతే రాష్ట్ర సమాచారం కమిషన్‌ను సంప్రదిస్తామని ఆయన తెలిపారు. చట్టపరమైన మార్గాలను అనుసరించి ప్రజలకు న్యాయం చేయించుకుంటామని స్పష్టం చేశారు.
గ్రామ పంచాయితీ అధికారులు ఈ విషయంపై స్పందించి పారదర్శకంగా వ్యవహరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిధుల వినియోగంపై స్పష్టత ఇవ్వడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# వెల్దుర్తి మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ నందు ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులనుఅందజేసిన

– పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య




**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 18**
బుధవారం నాడు జరిగిన మెదక్ జిల్లా యెల్దుర్తి మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యెల్దుర్తి లో చదువుకుంటున్న తొమ్మిదవ తరగతి విద్యార్థినిసదాల లిఖిత మండల స్థాయి మొదటి బహుమతి ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థినాలాచెరువు సాయిసన్నిహిత్ మండల స్థాయి రెండవ బహుమతులను అందజేశా మనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోనే చదువుకుంటున్న అందరూ విద్యార్థిని విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపి భవిష్యత్తులో వారు ఒక స్థానాన్ని సంపాదించుకొని వెల్దుర్తి పాఠశాలకు మంచి పేరు ప్రత్యక్షతలను తీసుకురావాలని పాఠశాలల్లో అందరూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంచి చదువులతో వారు ఉద్యోగాలను సంపాదించి ఇక్కడికి వచ్చి పాఠశాల విద్యార్థులకు వారి బిడ్డల లాగా చూసుకుంటూ ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగానే పాఠ్యఅంశాలను బోధిస్తున్నారని విద్యార్థులు ఆటపాటలతో నీ కాకుండా క్రమశిక్షణ కూడా ముఖ్యంగా అవసరమని అందరూ పాఠశాలలోని ఉన్న తన తోటి ఉపాధ్యాయులు అందరం కలిసి వెల్దుర్తి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెపుతున్నటువంటి పాటలను అర్థం చేసుకొని ఇంటి వద్దకు వెళ్లి కూడా చదువుకోవాలని ఎక్కువ సమయాన్ని ఆటలకు హెచ్చించకుండా ఉండాలని పత్రిక ముఖంగా అందరికీ తెలియజేస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలోఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులైన వెంకటస్వామి, చార్లెస్, అమూల్య గార్లనుపాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## అందరి సహకారంతో ప్రజాసేవలో కొనసాగుతా..

–17వ కౌన్సిలర్ మేఘారాణి



**భారతీయ వెలుగు సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
తనను ఆదరించి ఆశీర్వదించి గెలిపించిన ప్రజలకు సేవకురాలిగా పనిచేస్తూ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని జోగిపేట 17వ వార్డు కౌన్సిలర్ మేఘారాణి అన్నారు. సంగారెడ్డి జిల్లా అందోలు–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని జోగిపేట 17వ వార్డు ఎస్టీ జనరల్ రిజర్వుడు కావడంతో స్థానిక నాయకుల సహకారం, మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రోత్సాహంతో తాను కౌన్సిలర్ గా పోటీ చేసే అవకాశం లభించిందని ఆమె తెలిపారు. ఈ ఎస్టి ఆడపడుచునైనా నన్ను 17వ వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించారని వారికి ఎప్పుడూ తాను రుణపడి ఉంటానన్నారు. కుల మతాలకు, రాజకీయ పార్టీలకతీతంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, వార్డు పెద్దల సహకారంతో 17వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తూ జోగిపేట పట్టణంలో ఆదర్శంగా తీర్చి దిద్దుతానని అలాగే ప్రభుత్వపరంగా వచ్చే ప్రతి సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా కృషి

# ఫిబ్రవరి 28లోపు పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి

-- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ స్పష్టమైన ఆదేశాలు





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 18....**
జమ్మికుంట: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు, నల్ల పన్నులు (వాటర్ ట్యాక్స్) వసూళ్లలో వేగం పెంచి ఫిబ్రవరి 28వ తేదీ లోపు 100 శాతం వసూళ్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధికారులకు, సిబ్బందికి కఠిన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన పన్నుల ప్రగతిపై విపులంగా చర్చించారు.
సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, గతంలో జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానాన్ని సాధించి గుర్తింపు తెచ్చుకుందని గుర్తుచేశారు. అదే ఉత్సాహం, కట్టుబాటు, సమన్వయంతో ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించాలని సూచించారు. ప్రస్తుతం జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో టాప్-5 స్థానాల్లో కొనసాగుతోందని, మిగిలిన కొద్ది రోజుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తే 100 శాతం వసూళ్లు సాధ్యమని అన్నారు.
గత ఆర్థిక సంవత్సరంలో సుమారు మూడు కోట్ల రూపాయల ఇంటి పన్ను వసూళ్లు సాధించినందుకు గాను కమీషనర్ అండ్ డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) నుండి మున్సిపాలిటీకి ప్రోత్సాహక నిధులు మంజూరైన విషయాన్ని ఆయన వివరించారు. ఈసారి కూడా అదే విధంగా పన్నుల వసూళ్లు పూర్తి చేస్తే పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు అదనపు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ నిధులను రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా విస్తరణ వంటి ప్రజలకు నేరుగా ఉపయోగపడే పనులకు వినియోగించవచ్చని తెలిపారు.
పన్నుల వసూళ్లలో అధికారులు కేవలం కార్యాలయ స్థాయిలో కాకుండా ఫీల్డ్ స్థాయిలో చురుకుగా పనిచేయాలని, బకాయిల జాబితాలను వార్డు వారీగా తయారు చేసి ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు పన్నుల ప్రాధాన్యతను వివరించి, పట్టణ అభివృద్ధి కోసం పన్నులు సమయానికి చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలియజేయాలన్నారు. అవసరమైతే ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఒకేరోజులో ఎక్కువ సంఖ్యలో పన్నులు వసూలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు సమన్వయంతో పని చేస్తే లక్ష్య సాధన సులభమని కమిషనర్ పేర్కొన్నారు. గతంలో ప్రజల సహకారంతోనే జమ్మికుంట మున్సిపాలిటీ అగ్రస్థానాన్ని సాధించిందని, ఈసారి కూడా అదే విధంగా సహకారం అందించాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పన్నులు చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.
ఈ సందర్భంగా పన్నుల వసూళ్లలో 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసిన మొదటి వార్డు వార్డు ఆఫీసర్ జి. పోచంను కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇతర వార్డుల అధికారులు కూడా అదే విధంగా కృషి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పనితీరు ఆధారంగా ఉత్తమంగా పనిచేసిన సిబ్బందిని ప్రోత్సహిస్తామని తెలిపారు.
ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, జేఏఓ రాజశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్‌కుమార్, దీపిక, రెవెన్యూ అధికారి భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన, సమగ్ర సేవల కోసం పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొంటూ, ఫిబ్రవరి 28వ తేదీని డెడ్‌లైన్‌గా తీసుకుని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పునరుద్ఘాటించారు.

## ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న నెలకంటి రాము

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 18:**



పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్లో ఇంటర్నల్ బీటీ రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేటర్ నెలకంటి రాము ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు సింగరేణి సౌజన్యంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, మల్లికార్జున్ నగర్కు నూతన బోర్డు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 38వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా మల్లికార్జున్ నగర్ బోర్డుని నూతన నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేవెల్లి రాజయ్య, బొమ్మక రాజేష్, నేలపు సింహాచలం, సోమాదుల భూలోకం, కందుకూల పోశెట్టి, నూకల రాజయ్య, గంగారపు చంద్రయ్య, బోల లక్ష్మీనారాయణ, ఎండి మునీర్, ఎండి కాజామీయా, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తనకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు..

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 18:**



సింగరేణి అధికారులు తనకు అన్యాయంగా ఇచ్చిన డిప్యుటేషన్ ను అంగీకరించనని, తనకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదనీ జీడీకె వన్ ఇంక్లైన్ కార్మికురాలు జనగామ స్వప్న తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బుదవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్వప్న మాట్లాడుతూ జీడికే వన్ ఇంక్లైన్ లో జరుగుతున్న అన్యాయాలను నిలదీయడం మూలంగానే అధికారులు తనపై కక్ష్యకట్టి డిప్యుటేషన్ పై పంపించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ ఆరోపించారు. కొన్ని గంటల పాటు ప్రొడక్షన్ ను ఆపి వేసి ధర్నాకు ఉపక్రమించిన హెడ్ ఓవర్ మెన్ వినయ్ పై గాని, ఆ ధర్నాలో కూర్చున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సంఘటన చూస్తుంటే సింగరేణిలో మహిళా కార్మికులను తొలగించే పెద్ద కుట్ర జరుగుతున్నట్లుగా భావించాల్సి వస్తుందన్నారు. గనిలో జరిగే అన్యాయాన్ని ప్రయాణించేందుకే తనకు అధికారులు అన్యాయంగా డిప్యుటేషన్ ఇచ్చారని, ప్రశ్నించే గొంతులను లేకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇదివరకు పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసును వాపసు తీసుకోవాలని బెదిరింపులు వస్తున్నాయని, తాను దళిత మహిళలను అయిన కారణంగానే ఇలాంటి పరిస్థితి.వచ్చిందని, తనకు ఇచ్చిన డిప్యుటేషన్ పై ఎంతవరకైనా వెళ్తానని, ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో దళిత మహిళలు భారతి,కనకదుర్గ, లక్ష్మి, శాంత, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆశాజనకంగా పత్తి ధరలు.....

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 18....**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా గుర్తింపు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీలో పత్తి లావాదేవీలు అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగాయి. మార్కెట్ యార్డ్ ఉదయం నుంచే రైతులు, వ్యాపారులు, అర్థిదారులతో కిక్కిరిసిపోయింది. పత్తి రాకలు అధికంగా ఉండటంతో వేలం ప్రక్రియ చురుకుగా సాగింది.
మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం అధికారికంగా ధరలను ప్రకటిస్తూ, రైతులకు గరిష్ట లాభాలు చేకూరేలా కమిటీ కృషి చేస్తోందన్నారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రధాన లక్ష్యమని, పారదర్శక వేలం విధానం ద్వారా సరైన ధరలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అరటిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, అర్థిదారులు,



కొనుగోలుదారులు, మార్కెట్ సిబ్బంది, పలువురు రైతు నాయకులు పాల్గొన్నారు. మార్కెట్‌లో భద్రతా ఏర్పాట్లు, త్రాగునీటి సదుపాయం, విశ్రాంతి గదులు, తూకం యంత్రాల సమగ్ర తనిఖీ వంటి ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.
మార్కెట్ ధరల వివరాలు
తేది: 18-02-2026
రోజు: బుధవారం
కాటన్ -- విడి పత్తి
మొత్తం రాకలు: 392 క్వింటాల్లు
వాహనాలు: 47
వేలం విధానం: బహిరంగ వేలం
ధరలు (క్వింటాల్‌కు):
గరిష్ట ధర: ?7,500
మధ్యస్థ ధర: ?7,100



కనిష్ట ధర: ?6,000
ఈరోజు మార్కెట్‌కు వచ్చిన పత్తి నాణ్యత మంచి స్థాయిలో ఉండటంతో గరిష్ట ధర ?7,500 నమోదు కావడం రైతులకు ఆనందాన్ని కలిగించింది. గత వారంతో పోలిస్తే ధరలు స్థిరంగా ఉన్నాయని వ్యాపారులు పేర్కొన్నారు. నాణ్యత, తేమ శాతం, శుభ్రత వంటి అంశాల ఆధారంగా ధరలు నిర్ణయించబడ్డాయి.
రైతులు మాట్లాడుతూ జమ్మికుంట మార్కెట్‌లో పారదర్శకంగా వేలం జరుగుతోందని, సరైన తూకం వేయబడుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ రైతుల పక్షాన నిలబడి పనిచేస్తోందని అభిప్రాయపడ్డారు.
కాటన్ బ్యాగ్స్
క్వింటాల్లు: 00
రైతులు: 00
ధరలు: నిల్
ఈరోజు కాటన్ బ్యాగ్స్ రాకలు లేకపోవడంతో లావాదేవీలు జరగలేదు.
మార్కెట్ ప్రత్యేకతలు తెలంగాణలో రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా గుర్తింపు ఆధునిక తూకం యంత్రాలు పారదర్శక వేలం విధానం రైతులకు త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు వ్యాపారులకు సౌకర్యవంతమైన లోడింగ్-అన్‌లోడింగ్ వసతులు మార్కెట్ అధికారులు రైతులు తమ పత్తిని శుభ్రంగా, తేమ తగ్గించి తీసుకురావాలని సూచించారు. మంచి నాణ్యత గల పత్తికి ఎల్లప్పుడూ గరిష్ట ధర లభిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో పత్తి రాకలు మరింత పెరిగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. రైతులకు లాభదాయకమైన ధరలు అందించడంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మరోసారి తన ప్రాముఖ్యతను చాటుకుందని స్థానిక వ్యాపార వర్గాలు పేర్కొన్నాయి.

## గొల్లపల్లి గ్రామంలో ఫ్రిడ్జ్ పేలి ఇల్లు దగ్ధం

### – సంఘటన స్థలాన్ని పరిశీలించిన

**మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**







మెదక్ జిల్లానర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో సార సంతోష ఇంట్లో ఫ్రిడ్జ్ పేలి ఇల్లు దగ్ధమవడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా షార్ట్ సర్క్యూట్తో ఫ్రిడ్జ్ పేలి ఇల్లు దగ్ధం కావడం బాధాకరం, ప్రభుత్వం తరపున నష్టపోయిన బాధితురాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. తన వంతు సహాయంగా నిత్యవసర వస్తువులు, బియ్యం పంపిణీ చేస్తాఅన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి ఆంజనేయులుగౌడ్,నర్సంలు,శివప్రసాద్గౌడ్,నాయకులు,కార్యకర్తలు పాల్గొనారు

# జమ్మికుంటలో రోడ్డు ప్రమాదం -- మహిళ తీవ్ర గాయాలు

**అతివేగమే ప్రమాదానికి కారణమా? కేసు నమోదు**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఓ మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
ఘటన వివరాలు
తేదీ 18-02-2026 న జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు గంద్రపల్లి గ్రామానికి చెందిన బత్తుల రాజేందర్ (తండ్రి: సుందరయ్య) హాజరై ఫిర్యాదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 16-02-2026 న రాత్రి సుమారు 7 గంటల సమయంలో తన భార్య బత్తుల రజిత (వయసు 45 సంవత్సరాలు) కిరాణా దుకాణానికి వెళ్లి సామాన్లు కొనుగోలు చేసి ఇంటికి తిరిగి వస్తూ రోడ్డును దాటుతున్న సమయంలో



ప్రమాదం చోటుచేసుకుంది.
ఆ సమయంలో పెద్దపల్లి నుండి జమ్మికుంట వైపుకు వస్తున్న టీవీఎస్ స్కూటీ (నంబర్: ౹+ 22 6551) ను నడుపుతున్న కుంభం శ్రవణ్ (తండ్రి: శంకర్, గ్రామం: చిన్నకల్వల, మండలం: సుల్తానాబాద్) అతివేగంగా వచ్చి ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
తీవ్ర గాయాలు -- ఆసుపత్రిలో చికిత్స
ప్రమాదం వల్ల బత్తుల రజిత తల వెనుక భాగంలో తీవ్ర రక్తస్రావ గాయం అయి ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే స్థానికుల సహకారంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్యులు ఆమె ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం.
పోలీసుల చర్య
ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి అతివేగమే కారణమా? లేక రోడ్డు పరిస్థితుల వల్ల జరిగిందా? అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజ్, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే వాహనాన్ని స్వాధీనం చేసుకుని మెకానికల్ పరిశీలన కూడా చేపట్టనున్నట్లు తెలుస్తోంది.
రోడ్డు భద్రతపై ఆందోళనలు
జమ్మికుంట పట్టణంలో రాత్రి వేళల్లో వాహనాలు అతివేగంగా నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో స్పీడ్ నియంత్రణ చర్యలు, ట్రాఫిక్ పర్యవేక్షణ కఠినంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.
రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం, వాహనదారులు వేగ నియంత్రణ పాటించడం ద్వారా ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు సూచిస్తున్నారు.
ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్ ఫిబ్రవరి 18 :**



రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు. ipr.telangana.gov.in వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆన్లైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ హనుమాన్ నగర్ పట్టణ అధ్యక్షులుగా సాయి కుమార్ (చింటు)

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 18:**
రామగుండం నియోజకవర్గం హనుమాన్ నగర్ పట్టణ అధ్యక్షులుగా కోలుగురి సాయి కుమార్ (చింటు)ని నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్, అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు, కోలుగురి సాయి



కుమార్ (చింటు) స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకి ధీటుగ పోరాడిన వ్యక్తి 666 ఓట్లతో రెండో స్థానంలో నిలిచిన చింటుకి హనుమాన్ నగర్ పట్టణ అధ్యక్షులుగా ఇవ్వడం పై పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమల్లో చురుకుగా పాల్గొని పార్టీని బలోపేతం చేయాలనీ ప్రజల్లోకి పార్టీ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు కోలుగురి సాయి (చింటు) మాట్లాడుతూ ఇట్టి నా నియామకానికి కృషి చేసిన నాయకులకి కార్యకర్తలకి ధన్యవాదాలు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

**– రంగంలోకి దగిన బాంబ్ స్క్వాడ్ బృందాలు**

తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో కోర్టు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దాంతో కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు కాల్ రావడంతో.. న్యాయవాదులు, కక్షిదారులను కోర్టు ప్రాంగణం నుంచి పోలీసులు బయటకు పంపేశారు. అలాగే ఈ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కోర్టులో ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఈ ఫోన్ కాల్ ఆకతాయి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు అనంతపురం కోర్టుకూ ఇదే తరహ ఫోన్ కాల్ వచ్చింది. ఇక తెలంగాణలో పలు కోర్టులకు ఈ–మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు అందాయి. ఆ జాబితాలో నాంపల్లి కోర్టు సైతం ఉంది. మధ్యాహ్నం 12.05 గంటలకు కోర్టుల్లో బాంబు పేలుతుందంటూ ఈ మెయిల్‌లో అగంతకులు పేర్కొన్నారు. దాంతో కోర్టులోని సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అలాగే కరీంనగర్ కోర్టులో సైతం తనిఖీలు కొనసాగుతున్నాయి. గతంలో సైతం ఇదే తరహాలో కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే మళ్లీ అలాగే బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. దాంతో కోర్టుల్లో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి.

# వేగంగా అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

**ప్రమాదంలో మెదక్ వ్యాపారి మృతి**

మెదక్ జిల్లా కొల్చారం గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ బట్టల షాపు యజమాని వనపర్తి రోహిత్ గుప్తా (50) గా గుర్తించారు. క్షతగాత్రుడిని ఎల్లారెడ్డికి చెందిన విజయ్‌గా గుర్తించారు. వీరు విజయవాడకు వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

యాక్సిడెంట్ గురించి సమాచారం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి వచ్చి పరిశీలించారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# ఇద్దరు మావోల లొంగుబాటు

**– పునరావాసం కల్పిస్తామన్న అల్లూరి జిల్లా ఎస్పీ**

:ఛత్తీస్‌గఢ్‌లోని మాడేరియా డివిజన్ కమిటీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఆంధ్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఎదుట వీరు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం జిల్లా ఎస్పీ బర్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని లొంగిపోయిన మావోయిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి సూచించారు. అలాగే ఇతర మావోయిస్టులు సైతం సమీప పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అలా కాకుంటే కుటుంబ సభ్యుల ద్వారా.. నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని మావోయిస్టులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారని తెలిపారు. కడితే హిడిం అలియాస్ అంజు అలియాస్ కరుణ– డివిజినల్ ఏరియా కమిటీ మెంటర్ , బడ్చే భీమా అలియాస్ మనీష్ ఏరియా కమిటీ మెంటర్ గా పని చేశారని ఎస్పీ వివరించారు. వీరిద్దరు పలు నేరాలలో నిందితులను పోలీసులు ఈ సందర్భంగా చెప్పారు. మరో వైపు తాము లొంగిపోవడానికి గల కారణాలను ఈ ఇద్దరు మావోయిస్టులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం చేశారని చెప్పారు. కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు చేయడం వల్ల మావోయిస్టుల కదలికలు పరిమితం అయ్యాయని వివరించారు. నేపథ్యంలో ప్రాణ భయం ఏర్పడిందని వివరించారు. మావోయిస్టుల పట్ల ప్రజల మద్దతు తగ్గిపోవడం కూడా ఒక కారణమన్నారు. అలాగే సిద్ధాంతాలపై విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. నిరంతర లొంగుబాట్ల కారణంగా పార్టీ సిద్ధాంతాలపై నిరాశ పెరిగిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో పలువురు సీనియర్ మావోయిస్టు నేతలు మరణించడంతో తమ కార్యకలాపాల తీవ్రంగా బలహీనపడ్డాయని చెప్పారు. ప్రభుత్వ పునరావాస విధానాలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఆకర్షణీయమైన లొంగుబాటు ప్రయోజనాలు – ఆర్థిక సహాయం, భూమి, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కలగడంతో తీవ్రవాదాన్ని విడిచి జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చామన్నారు.

# టిటిడి కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధం

**– గొడవలు చేయడం కాదు..ఆధారాలతో రండి**
**– వైసిపి సభ్యులకు హోంమంత్రి అనిత సవాల్**

టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చర్చ కాకుండా రచ్చ చేయాలనుకుంటున్న వైసిపి సభ్యుల తీరుపై మండిపడ్డారు. చేసిన పాపాలు బయటపడకుండా చేస్తున్న రాద్ధాంతంగా అభివర్ణిం చారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని సవాల్ చేశారు. ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు ఛాలెంజ్ చేశారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని మంగళవారం సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని.. ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 19గురువారం నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం......

**భారతీయ వెలుగు ప్రతినిధి కరీంనగర్ పిబ్రవరి 18.....**

కరీంనగర్ జిల్లాలో ముస్లిం సోదరులు 30 రోజులపాటు ఉపవాస దీక్షలుజ ఆచరించనున్న నేపథ్యంలో, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా పరిపాలనకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ నాయకత్వంలో ప్రతినిధుల బృందం జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వెళ్లగా, వారు అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి రోజు ఉదయం సహేరి నుండి సాయంత్రం ఇఫ్తార్ వరకు ఉపవాస దీక్షలు ఉంటాయని, వేలాది మంది భక్తులు మస్జిద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు. అందువల్ల నగరం మరియు జిల్లాలోని అన్ని మస్జిద్‌ల వద్ద తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, శానిటేషన్ సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలని కోరారు. ప్రత్యేకంగా పండుగకు ముందు ఈద్గా మరియు ఖబ్రస్తాన్ ప్రాంతాలలో చెట్ల తొలగింపు, చెత్త తొలగింపు, శుభ్రత పనులు, టెంట్లు, గ్రీన్ మ్యాట్‌లు, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



కరీంనగర్ నగరం ఎప్పటికీ హిందూ––ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని, గంగా–జమున తహజీబ్ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సోదరభావంతో జీవిస్తున్నామని పేర్కొన్నారు. ఈ శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. కొన్ని మత శక్తులు అపోహలు సృష్టించి కలహాలు రేపకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఉపవాస దీక్షల సమయంలో రాత్రి వేళల్లో సహేరి కోసం అనేక మంది హోటళ్లకు వెళ్లి ఆహారం తీసుకుంటారని, అందువల్ల హోటళ్లను రాత్రి నుండి ఉదయం 5 గంటల వరకు తెరిచి ఉంచేందుకు పోలీసు శాఖ సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా హలీం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు కొనసాగేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఇఫ్తార్ సమయం సాయంత్రం 6 నుండి 7 గంటల మధ్య బజార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఆ సమయంలో ట్రాఫిక్ పోలీసులు సహకరించి సజావుగా రాకపోకలు జరిగేలా చూడాలని అభ్యర్థించారు.

ముఖ్యంగా రంజాన్ మొదటి 20 రోజులలో మరియు చివరి 10 రోజులలో రాత్రి ప్రత్యేక నమాజులు (తరావీహ్ ప్రార్థనలు) జరుగుతాయని, ఆ సమయంలో మహిళలు, వృద్ధులు, యువత పెద్ద ఎత్తున మస్జిద్‌లకు రాకపోకలు సాగిస్తారని, కాబట్టి రాత్రి వేళల్లో తగిన భద్రత కల్పించాలని కోరారు. నగరంలోని ఫుట్‌పాత్ వ్యాపారులు, చిన్న షాపులు, హోటళ్లను ట్రాఫిక్ లేదా ఇతర శాఖల ద్వారా ఇబ్బంది పెట్టకుండా సహకరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ తరఫున సమర్పించిన ఈ వినతిపత్రాన్ని సానుకూలంగా పరిగణించి, రంజాన్ మాసం శాంతియుతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా జరగేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, లయాఖ్ ఖాద్రీ, అబ్దుల్ రహ్మాన్, మొహమ్మద్ కలిమొద్దీన్, షెబాన, మొహమ్మద్ హనీఫ్, జమీల్ ఉద్దీన్, సయ్యద్ కరీం పాషా భాయ్, ఎండీ సలీం, ఆరిఫ్ ఖాన్, ముజాహిద్ తదితరులు

# జమ్మికుంటలో "మానస ఫ్రెండ్స్ షూ మార్ట్" పేరిట ఘరానా మోసం?

**– పేదల జేబులపై దాడి చేస్తున్నారనే ఆరోపణలు**
**–– జిల్లా యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకోవాలి..,.**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 18...**

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద నడుస్తున్న మానస ఫ్రెండ్స్ షూ మార్ట్ అనే దుకాణం యాజమాన్యంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. చెప్పులు కొనుగోలు చేయడానికి వెళ్తున్న కష్టమర్లను లక్ష్యంగా చేసుకుని అధిక ధరలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

– ఎంఆర్పీ తొలగించి స్వంత రేట్లు?

ప్రజల వాదన ప్రకారం, చెప్పుల బాక్స్‌పై కంపెనీ ముద్రించిన అసలు ఎంఆర్పీ స్టిక్కర్‌ను తొలగించి, దాని స్థానంలో షాప్ యాజమాన్యం తమ సొంతంగా ముద్రించిన అధిక ధర స్టిక్కర్‌ను అతికించి విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇది వినియోగదారుల హక్కులకు విరుద్ధమని, స్పష్టమైన మోసపూరిత చర్య అని అంటున్నారు.

ఎవరైనా అసలు ధర గురించి ప్రశ్నిస్తే "మేము చెప్పులు అమ్మము, వెళ్లండి" అంటూ కస్టమర్లతో వాగ్వాదానికి దిగుతున్నారని పలువురు చెబుతున్నారు. సాధారణంగా ప్రజలకు సేవ చేయాల్సిన వ్యాపార సంస్థ ఇలా ప్రవర్తించడం దురదృష్టకరమని అభిప్రాయపడుతున్నారు.

– పేదలపై ఆర్థిక భారం

రోజువారీ కూలీలు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే



కుటుంబాలు తక్కువ ధరలో చెప్పులు కొనుగోలు చేయాలనే ఆశతో షాపుకు వెళ్తే, అధిక ధరలు చెప్పడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పాఠశాల పిల్లల కోసం చెప్పులు కొనుగోలు చేయడానికి వచ్చిన తల్లిదండ్రులు కూడా మోసపోతున్నారని ఆరోపిస్తున్నారు.

– దళిత బంధు, జీఎస్టీ అంశాలపై అనుమానాలు

ఈ షాపు కేవలం వ్యాపార లాభాల కోసమే కాకుండా, దళిత బంధు పథకం పేరుతో తప్పుడు కొటేషన్లు సమర్పిస్తున్నారా? జీఎస్టీ చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఇలాంటి షాపులు ఏర్పాటు చేసి కేవలం ఫైల్స్ ప్రాసెసింగ్, కొటేషన్ల జారీ కోసం మాత్రమే ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

– అధికారుల తక్షణ చర్య అవసరం

స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత వాణిజ్య, పన్నుల శాఖ అధికారులను కోరుతూ:

ఈ షాపు ద్వారా ఎన్ని దళిత బంధు కొటేషన్లు జారీ అయ్యాయో పూర్తి వివరాలు వెల్లడించాలి.

జీఎస్టీ రిజిస్ట్రేషన్, పన్ను చెల్లింపులపై సమగ్ర ఆడిట్ చేయాలి.

ఎంఆర్పీ నిబంధనలు ఉల్లంఘించారా లేదా అనే దానిపై ప్రత్యేక దర్యాప్తు జరపాలి.

తప్పులు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేయాలి.

– వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

ప్రభుత్వం వినియోగదారుల హక్కులను కాపాడేందుకు కఠినమైన చట్టాలను అమలు చేస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో పర్యవేక్షణ లోపిస్తే ఇలాంటి అక్రమాలు పెరిగే ప్రమాదం ఉందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

పేద ప్రజల కష్టార్జిత ధనాన్ని దోచుకునే ప్రయత్నాలు ఎవరైనా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల హక్కులు రక్షించబడాలి... మోసాలకు తావులేకుండా చూడాలి!

# వెల్దుర్తి మడలం మానేపల్లి గ్రామంలో జరిగిన మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న

**– మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 18**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో బుధవారం నాడు మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న మెదక్ జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ చిలుమూల సుహాసిని రెడ్డినిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించి ఆ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరలు




ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బీ సి నాయకులు బండారి గంగాధర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతిరెడ్డి గ్రామ సర్పంచ్ సోమప్ప,గొల్ల కొండల్ యాదవ్, మాజీ ఉప్ప సర్పంచ్ లక్ష్మన్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాధా కృష్ణ శ్రీశైలం యాదవ్ బీసీ సెల్ అధ్యక్షులు దుర్గేష్, బాలకృష్ణ,మన్నే వెంకటేష్,కిషోర్ గౌడ్,ఎల్లం యాదవ్ గ్రామ ప్రజలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

**స్టే ఎత్తివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ**
**కిడ్నాపైన కౌన్సిలర్ యాదగిరి హాజరు**
**స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్న కోర్టు**

:ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది. కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఆకుల యాదగిరి కనిపించడం లేదని కుటుంబసభ్యులు.. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని హైకోర్టు ముందు హాజరుపరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. బుధవారం కౌన్సిలర్ యాదగిరిని కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. దీంతో హైకోర్టు ముందు యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫలితాలు వెల్లడైన తర్వాత 12 గంటలపాటు హైదరాబాద్‌లో తిప్పారని.. బలవంతంగా తనను చీరాల తీసుకెళ్లారని చెప్పారు యాదగిరి. రెండు రోజులపాటు చీరాలలోని రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులతో నిన్న కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైనట్లు ఆకుల యాదగిరి.. కోర్టుకు తెలియజేశారు. అతని స్టేట్‌మెంట్ పూర్తి అయిన తర్వాత హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రోవైపు క్యాంపు పేరుతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆకుల యాదగిరి భార్య వసంత ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరి మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 363 కింద కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై ఆకుల యాదగిరి భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. స్టే ఎత్తివేయడంతో ఇక ఎన్నికకు లైన్ క్లీయర్ అయ్యింది.

# 1కోటి 16లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు పంపిణి:దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**●వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు**

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 18.దేవరకొండ. నల్గొండ జిల్లా

దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విజ్ఞప్తి చేశారు.







వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు.కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రికరణ ద్వారా దేవరకొండ డివిజన్ కి 1759 పనిముట్లు గాను 1కోటి 16 లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను అందజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తారని అన్నారు. అదేవిధంగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున గ్రామానికి ఒక్క వాలంటరీ నియమించాలని ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ డి ఏ.శ్రీలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,ఏం ఏఓ.లు రవి కుమార్, రహేన, లక్పతి, యాదగిరి, రాజు, శ్రావణ కుమారి, రావుల పాండు, డిప్యూటీ చైర్మన్ జువేరియా తబస్సుం,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,పి ఏ సి ఎస్. చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మరుపాకల అరుణ సురేష్ గౌడ్,కౌన్సిలర్లు హన్మంత్ సాయిచంద్ర గౌడ్, అజయ్ , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దామెర గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**●మండల సమైక్య ప్రాజెక్ట్ మేనేజర్ కవిత ఆధ్వర్యంలో**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 18 భారతీయ వెలుగు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల సమైక్య ప్రాజెక్ట్ మేనేజర్ కవిత ఆధ్వర్యంలో, ఏ టు జెడ్ సేవ్ ది ఎర్త్ ప్రతినిధులు దామెర గ్రామంలోని వివోఏ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, మన ఆరోగ్యానికి కలిగే హానికర ప్రభావాలపై గ్రామ ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు మరియు



గాలిని కలుషితం చేయడంతో పాటు జంతువులు, పక్షులు మరియు మనుషుల జీవనంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హితమైన వస్తువులను వినియోగించాలనిసూచించారు.అంతర్జాతీయ ఏ టు జెడ్ సేవ్ ది ఎర్త్ సభ్యులుగా సమాజంలో పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రతినిధులు తెలిపారు. దామెర గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి సూచన మేరకు నిర్వహించబడింది. గ్రామ ప్రజలు మరియు వివోఏ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు.ఇక పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ నెల 23వ తేదీన శిల్ప కళా వేదిక, హైదరాబాద్ లో ఏ టు జెడ్ సేవ్ ది ఎర్త్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన, సుస్థిర జీవన విధానాలపై చర్చలు జరగనున్నాయి.గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.


# "విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు హెచ్ఎం లకు పనిష్మెంట్..

భారతీయ వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..

విధుల పట్ల నిర్లక్ష్యం, జిల్లా కలెక్టర్, డీఈవో ఆదేశాలధిక్కరణ విషయంలో మధిర గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతి ఆర్ జే డి కి సరెండర్..

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన యం పి పి స్ గర్ల్స్ స్కూల్ హెచ్ఎం కేబి ఎస్ రాజు ను వేం సూర్ కు బదిలీగతం లో తాను పనిచేసిన పాఠశాలల్లో కూడా అనేక ఆరోపణలు ఎదుర్కొన్నప్రస్తుత గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతిఉద్దేశపూర్వకంగానే విధులు పట్ల నిర్లక్ష్యం , కలెక్టర్, డీఈఓ ఆదేశాలు ఉల్లంఘించినందుకు మధిర గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతిని వరంగల్ ఆర్ జే డి కి సరెండర్

, ఎంపీపీ ఎస్ గర్ల్స్ స్కూల్ హెచ్ఎం కే బి ఎస్ రాజును వేంసూర్ కు బదిలీ చేశారు జిల్లా విద్యాశాఖ అధికారులు. మంగళవారం ( ఏసిఎల్బి )అడిషనల్ కలెక్టర్ శ్రీజ గారు గర్ల్స్ హై స్కూల్ ను విజిట్ చేసిన సందర్భంలో విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, అధికారుల ఆదేశాలను ఉల్లంఘించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER: KHAMMAM
Present:- Chaitanya Jaini, M.A, B.Ed

Rc.No. 1133/A9/Estt/2026 Dt:-17-02-2026

Sub:- School Education – Khammam District – Visit of the Additional Collector (LB's), Khammam to the MPPS (Girls) Madhira, Madhira Mandal on 17-02-2026 - Sri.K.Bhavani Shankar Raju, MPPS Girls Madhira – Negligence in performing the legitimate duties – Deputed to MPPS Vemsoor, Vemsoor Mandal on work adjustment basis – Orders Issued.

Ref: Visit of Additional Collector (LB's), Khammam on 17-02-2026

***

Keeping in view of the observation of the Additional Collector (LB's), Khammam during the visit to MPPS (Girls) Madhira, Madhira Mandal on 17-02-2026, Sri.K.Bhavani Shankar Raju, MPPS Girls Madhira, Madhira Mandal is hereby deputed to work at MPPS Vemsoor, Vemsoor Mandal on work adjustment basis until further orders.

Further, the Mandal Educational Officer, Madhira is hereby directed to relieve the individual with instructions to report before, the Mandal Educational Officer, Vemsoor to join in the deputed school and make alternative arrangement at MPPS Girls Madhira, Madhira Mandal and report compliance.

AS

District Educational Officer
Khammam.

To
The Mandal Educational Officer, Madhira for necessary action.
The Mandal Educational Officer, Vemsoor for necessary action.
Copy to Sri.K.Bhavani Shankar Raju, MPPS Girls Madhira, Madhira Mandal through the MEO, Madhira
Copy submitted to the Additional Collector, (Local Bodies), Khammam for favour of information
Copy to file

గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతిని ఏమన్నా కోరగా సరైన సమాధానం తెలియజేయకపోవడంతో వరంగల్ ఆర్జెడీకి సరెండర్ చేస్తూ ఆర్డర్ జారీ అయినట్లు సమాచారం.. మధిర గర్ల్స్ హై స్కూల్ ఆవరణలోనే ఉన్న ప్రైమరీ స్కూల్ కు సరైన వసతులు లేకపోవడంతో గర్ల్స్ హై స్కూల్ కు సంబంధించిన భవనంలోని నిరుపయోగంగా ఉన్న రూమ్స్ ను ప్రైమరీ స్కూల్ కు ఇవ్వవలసిందిగా గతంలోనేకలెక్టర్, డీఈవోలు గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం హైమావతికి ఆదేశాలు జారీ చేసిన లెక్క చేయలేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుకు వరంగల్ ఆర్ జె డి కె సరెండర్ చేస్తూ ఉత్తర్వులను విద్యాశాఖ అధికారులు జారీ చేసినట్లు సమాచారం. గతంలో పని చేసిన పలు స్కూల్లో కూడా హైమావతి పై అనేక ఆరోపణలు ఉన్నాయి. బోనకల్ మండలం ముష్టికుంట్ల మధిర మండలం జిలుగుమాడులో విధులు నిర్వహించినప్పుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అక్కడ ఉన్న విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.. అదేవిధంగా విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న మధిర పి ఎస్ గర్ల్స్ హెచ్ఎం కే బి ఎస్ రాజును వేంసూరు మండలానికి డిప్యూటేషన్ పై వెళ్లవలసిందిగా ఆదేశాలను ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు జారీ చేసినట్లు సమాచారం..తస్మాత్ జాగ్రత్త విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ప్రభుత్వ అధికారులపై చర్యలు తప్పు అని ఉన్నతస్థాయి అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు..

# శిల్పకళా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యుడు ఉప్పతల చిన్న కొండలకు ఘన నివాళి

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 19 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం

శిల్పకళా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధ సంఘం) సభ్యుడు ఉప్పతల చిన్న కొండలు 56 అకాల మరణం చెందిన విషయం తెలిసిన సంఘ సభ్యులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ చిన్న కొండలు గారు సంఘానికి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. వారి సూచనలు,



సలహాల మేరకు సంఘం అభివృద్ధి చెందిందని, వారి లేని లోటు తీరనిదని తెలిపారు.

దహన సంస్కారాల నిమిత్తం సంఘం తరఫున రూ.5,000లను భార్య పిచ్చమ్మకు అందజేశారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, చిన్న కొండలకు రావలసిన వెల్ఫేర్ బోర్డు నిధులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కొమర రాజు ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ ములకలపల్లి పద్మ ఉప్పతల వెంకన్న బంకా శ్రీనివాస రెడ్డి షేక్ సైదా మేస్త్రి కే ఏలియా పరితోడి శ్రీనివాస్ ఉప్పతల్ల రామకృష్ణ దారా శ్యామ్ గుండు వెంకన్న కొండ ఎల్లయ్య తాటికొండ జయరాజు సలీం రాము రామయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ గా గెలిచిన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షునికి ఘన సన్మానం

కోరుట్ల నియోజకవర్గ భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 18మెట్ పల్లి:

మున్సిపల్ ఎన్నికల్లో 20వ వార్డు నుంచి కౌన్సిలర్ గా గెలిచిన టీ యు డబ్ల్యూ జే ఐజేయు మెట్ పల్లి గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ ను టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం రోజున ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్



పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు



# మధిర గ్రేట్ ఇండియన్ యూత్ మరియు 22 వార్డ్ కౌన్సిలర్ ధారా నాగార్జున ఆధ్వర్యంలో మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాతరామనాథం కు ఘనంగా సన్మానం

భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి మధిర, ఫిబ్రవరి 18

మధిర మున్సిపాలిటీ కు నూతనంగా ఎన్నిక కాబడిన చైర్ పర్సన్ సామినేని సుజాతరామనాథం ను మధిర గ్రేట్ ఇండియన్ యూత్ మరియు 22 డివిజన్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో వారింట్లో మర్యాద పూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పటాన్ని బహుకరించారు 22 వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ మధిర మున్సిపల్ పరిధిలోని అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు పాత్ర పోషిస్తూ భాగస్వాములం అవుతామని మాటిచ్చారు సామినేని సుజాతరామనాథం మాట్లాడుతూ మధిర 22 వార్డ్ లతో పాటు 22 వ వార్డు ను అభివృద్ధి లో అగ్రగామిగా ఉంచుతామని అభయమిచ్చారు

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు యస్ ఆర్ కే నాగేంద్ర పల్లపు నాగరాజు పల్లపు గోపి వడ్డెర సంఘం



కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తమ్మిశెట్టి గణేష్ చింతల పురుషోత్తం పిక్కిలి సాంబ పల్లపు రాకేష్ రాయల శంకర్ పాల్గొన్నారు

# కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఎంపీ లాండ్స్ నిధులు 40 లక్షలు మంజూరు..

**●రేణుక చౌదరి గారికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ జిల్లా నాయకులు జవ్వాజి ఆనందరావు..**

భారతీయ వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//

కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి గారి నిధుల నుండి మధిర ఎర్రుపాలెం మండలానికి రూ 40 లక్షల రూపాయలు ఎంపీ ల్యాండ్స్ నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జవ్వాజి ఆనందరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుక చౌదరి గారు కేంద్ర మంత్రిగా ఉన్న సందర్భంలో ఖమ్మం జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని మధిర ప్రాంత అభివృద్ధికి ఎన్నో నిధులు వారు సొంతంగా కేటాయించారని తెలిపారు. మధిర ఎర్రుపాలెం మండలాలకు 40 లక్షల రూపాయలు ఎంపీ ల్యాండ్స్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

ఎర్రుపాలెం మండలం

1, మీనవోలు గ్రామంలో సిసి రోడ్లకు 5 లక్షల రూపాయలు..

2. ఇనగాలి గ్రామానికి సిసి రోడ్లకు 5 లక్షల రూపాయలు

3. రేమిడిచర్ల గ్రామానికి బీసీ రోడ్లకు 5 లక్షల



రూపాయలు..

మధిర మండలం

1, దెందుకూరు సిసి రోడ్లకు 4 లక్షల రూపాయలు

2 నిదానపురం సిసి రోడ్లకు 4 లక్షల రూపాయలు

3 రొంపి మల్ల సైడ్ డ్రైన్స్ కి 4 లక్షల రూపాయలు

4 దేశినేనిపాలెం గ్రావిల్ రోడ్డుకు 4 లక్షల రూపాయలు

5 జిలుగుమాడు సిసి రోడ్లకు 4 లక్షల రూపాయలు..

6 ఇల్లూరు లో ఎల్ఈడి లైట్స్ కు 4 లక్షల రూపాయలు

ఈ విధంగా కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి గారు మధిర ప్రాంతం పై ఉన్న ప్రేమతో వారి ఎంపీ ల్యాండ్స్ నిధుల నుండి మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జవ్వాజి ఆనందరావు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# మధిర మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నిక కాబడిన మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత గారిని సన్మానించిన 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు

భారతీయ వెలుగు న్యూస్ ప్రతినిధి మధిర, ఫిబ్రవరి 18

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మాత్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆశీస్సులతో మధిర మున్సిపాలిటీకి నూతన చైర్ పర్సన్ గా ఎన్నిక కాబడిన సామినేని సుజాత గారిని 20వ డివిజన్ అధ్యక్షుడు బొల్లెద్దురాజేంద్ర మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ 20వ డివిజన్ కౌన్సిలర్ బొల్లెద్దు విజయ కుమారి లి మధిర మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాలిక సురేష్20 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌర్రాజు శ్రీనివాసరావు, బాడిస రవి,నల్లపుశ్రీను



,ఆదిమూలం అరుణ , ప్రతాలపుగోపిమేడేపల్లి అనిల్, అంకోల్ రామకృష్ణ గార్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇల్లందులపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర కోటేశ్వరావు గారు బోడెపుడి గోపి గారు, కోటా డేవిడ్ గారు రూబేను గారు తదితరులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ టైర్ కింద పడి మహిళ మృతి....

మెదక్ జిల్లా, ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్):-

ఆర్టీసీ బస్సు ట్రాక్టరు ఓవర్టేక్ చేసే క్రమంలో జరిగిన ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం రంగంపేట శివారులో జరిగింది. ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ను ఓవర్టేక్ చేసే క్రమంలో జరిగిన ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం కొల్చారం మండలం రంగంపేట శివారులో జరిగింది. గ్రామస్తులు, మృతురాలి భర్త నునావత్ దీప్లా కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దుంపల కుంట వైపు నుండి ఎర్రమట్టి తండాకు వస్తుండగా, మార్గమధ్యలో రంగంపేట శివారులో ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ను ఓవర్టేక్ చేసే క్రమంలో




ట్రాక్టర్కు తగలడంతో రోడ్డు పక్కనుండి వెళ్తున్న మోటార్ సైకిల్ పైకి ట్రాక్టర్ దూసుకెళ్లింది. దీంతో మోటార్ సైకిల్ పై ఉన్న నునావత్ శాంతి (48)పై నుంచి ట్రాక్టర్ టైర్ వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త దీపాకు గాయాలయ్యాయి. మృతురాలి భర్త దీప్లా ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ మొహినుద్దీన్ కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.



# ఎస్ఎస్ సి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 18

పదో తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అందుకు విద్యార్థులకు అవగాహన



కల్పించాలని అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 52 సెంటర్లలో మొదటి సంవత్సరం విద్యార్థులు 18,590 మంది పరీక్షలు రాయడం జరుగుతుందని,అదేవిధంగా 20004 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకుగాను పరీక్షా కేంద్రాలలో శానిటేషన్,త్రాగునీరు,తదితర సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి సెంటర్లో రెండు నుంచి మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సెల్ ఫోన్లు అనుమతించబడవని అంతేకాకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయానికి ముందు కస్టోడియన్ అధికారులు పోలీసు వారి సహకారంతో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు పంపడం జరుగుతుందని అన్నారు. మార్చి 14 నుండి నిర్వహించే ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలకు జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు జరిగిందని 12 079 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలు మౌలిక వసతులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చెయ్యండి

» టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 18



రాష్ట్రంలో త్వరలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం అమలు చేయనున్న ఆరోగ్య పథకంలో జర్నలిస్టులను చేర్చి వారికి కూడా ఆ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ప్రభుత్వాన్ని కోరారు. ఇవ్వాళ బంజారాహిల్స్ లోని మినిష్టర్ క్వార్టర్స్ లో ఆయన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాను కలిసి జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పై చర్చించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని అమలు చేసిందని, అదే మాదిరిగా ప్రస్తుతం అమలు చేయాలని విరాహత్ అలీ మంత్రిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.

# కమలాపూర్ బఫర్ గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ఎన్ రవి



భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 18



హనుమకొండ కమలాపూర్ లోని బఫర్ గోదామును అధికారులతో కలిసి బుధవారం అదనపు కలెక్టర్ ఎన్ రవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ.. ఎంఎల్ఎస్ పాయింట్స్ కి వెళ్లే రైస్ లో అక్కడక్కడ బ్రోకెన్ రైస్ వస్తున్నాయని, వీటిపై కంప్లైంట్ వస్తున్నాయని ఇలాంటి కంప్లైంట్ మళ్ళీ రాకుండా చూసుకోవాలని అన్నారు. గోదాం నిర్వహణ, ఉద్యోగుల పని తీరు గురించి తెలుసుకొని పలు సూచనలు చేయడం జరిగింది. ఎలాంటి కంప్లైంట్స్ రాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజా పంపిణీ విధానం, అంగన్ వాడి కేంద్రాలకు, హాస్టళ్లకు సరఫరా అయ్యే బియ్యం కాబట్టి సక్రమంగా నిర్వహిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి అలసత్వం వహించకూడదని హెచ్చరించడం జరిగింది.

ఏమైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి వాజిద్ అలీ , సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, తహసీల్దార్ సురేష్ కుమార్, సివిల్ సప్లై డీటీ వేణుగోపాల్ , సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

- ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుంది
- పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- ఐనవోలు లింగమోరిగూడెం గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 18

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని లింగమోరిగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ సోని - గుళ్ల దంపతులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ?5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఆ నివాసానికి బుధవారం రోజున కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు



పాల్గొని గృహ ప్రవేశం చేసి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన మహమ్మద్ సోని - గుళ్లుకి నూతన వస్త్రాలు పెట్టి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు..

గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం



చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ముస్లిం సమాజానికి శుభాకాంక్షలు

భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 18

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.దివ్య ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఉపావాస దీక్షలు, ప్రతినిత్యం ఐదారు సార్లు ప్రార్థన, పేదలకు దాన ధర్మాలు చేస్తూ,ఆధ్యాత్మిక చింతనతో నియమ నిష్ఠలతో ముందుకు సాగుతారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని ధర్మాలను సమదృష్టితో చూశారని, ముస్లింల సంక్షేమం,ఉన్నతికి పలు పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను ఇంగ్లీష్ మీడియంలో ఉచితంగా అందించేందుకు గాను పెద్ద సంఖ్యలో మైనారిటీ గురుకులాలను నెలకొల్పారన్నారు.షాధీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్షా 1,116 రూపాయల చొప్పున ఉచితంగా అందించిన మహనీయులు




కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర తెలిపారు. విదేశాలలో ఉన్నత విద్య నభ్యసించేందుకు ఆసక్తి చూపే యువతకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ పేరిట 20లక్షల చొప్పున విమాన టికెట్ తో పాటు ఉచితంగా అందించారని ఎంపీ, వద్దిరాజు, వివరించారు.ఇమామ్,మౌజంలకు పారితోషికం ఇచ్చి కేసీఆర్ గౌరవించారని చెప్పారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలో మత సామరస్యం వర్ధిల్లిందని, మైనారిటీలు శాంతియుతంగా జీవించారని ఎంపీ రవిచంద్ర అన్నారు.రంజాన్ సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలు, దుస్తులు బహుకరించడం, ప్రార్థనాస్థలాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేరడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.అదేవిధంగా కేసీఆర్ అధికారికంగా హైదరాబాద్ ఏల్బీ స్టేడియంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసే వారన్నారు.మహ్మద్ ప్రవక్త బోధించిన, ప్రేమ, శాంతి, సత్యం,దయ,కరుణలు నాటికి, నేటికి, ఏనాటికి కూడా మానవాళికి, ఆచరణీయం, అనుసరణీయమని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ వాసులు, దేశవిదేశాల్లో నివసిస్తున్న, స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మన అధ్యక్షురాలు రమాదేవికి ఆత్మీయ సత్కారం

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 18





మున్నూరుకాపు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (మన) నూతన అధ్యక్షురాలు ముడిచింతల రమాదేవి నగరానికి వచ్చిన సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు గోపిశెట్టి ప్రమోద్ నేతృత్వంలో సంఘం ప్రతినిధులు ఆమెను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉత్తర అమెరికాలో మున్నూరుకాపు సమాజ ఏకీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇమ్మిగ్రేషన్, మ్యాట్రిమోనీ, సంపద నిర్మాణం, వ్యవస్థాపకత, పెట్టుబడి రంగాల్లో సభ్యులకు సహాయ సహకారాలు, సలహాలు సూచనలు అందిస్తున్నట్లు ఆమె వివరించారు. గత ఏడాది 60కి పైగా ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన వర్క్ షాప్ లకు మంచి స్పందన లభించిందని ఆమె పేర్కొన్నారు. మన సంస్కృతి పరిరక్షణలో భాగంగా సీతారామ కళ్యాణం, వనభోజనాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మన మాజీ అధ్యక్షుడు మాగంటి రమేష్, అనిల్ ముడిచింతల, ప్రొఫెసర్ సుంకరి రాంమూర్తి, డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, పుంజాల అలేఖ్య, లయన్ ఆకుల రవీందర్ రావు, వైల శ్రీనివాస్ రావు, ఆకుల రామారావు, లవంగాల అనిల్ కుమార్, మంగళారపు లక్ష్మణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యని అభినందించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 18

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించడంలో, చైర్మన్ స్థానాలు కైవసం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తొర్రూరు మున్సిపాలిటీ విజయంలో కీలక పాత్ర పోషించినందుకు ఎంపీ కడియం కావ్యను ప్రశంసించారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సైతం వేం నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే కడియం శ్రీహరి బావగారు మృతి చెందగా, ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి మహబూబాబాద్‌లోని వారి నివాసానికి



ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యతో పాటు కుటుంబ సభ్యులు కలిసి వెళ్తుండగా మహబూబాబాద్ జిల్లా రెడ్డియాల పర్యటనలో ఉన్న వేం నరేందర్ రెడ్డికి ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వాహనాలను ఆపి పరస్పరం పలకరించుకున్నారు. కాసేపు సరదాగా మాట్లాడుకున్నారు. అనుకోకుండా కలిసిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి లను చూసి



వేం నరేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రామ చంద్రునాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొలంబోకు సొంత దుడ్లతోనే వెళ్లా వైకాపా ఆరోపణలను తిప్పికొట్టిన లోకేశ్

ఇటీవల కొలంబోలో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌కు తన సొంత ఖర్చుతో వెళ్లానని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ధనం ఖర్చు చేసి వెళ్లినట్లు వైకాపా సొంత మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. తనకు అంతటి దుస్థితి పట్టలేదన్నారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగతమన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్? అని లోకేశ్ తనదైన శైలిలో పేర్కొన్నారు. శాసన మండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ ఆ పార్టీ సభ్యులపై పట్టు కోల్పోయారని నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఒకే పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు పరస్పర విరుద్ధంగా రెండు వాయిదా తీర్మానాలు ఇచ్చారని చెప్పారు. ఒకరు కల్తీ లడ్డూపై.. మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చ కోరుతున్నారన్నారు. వారి కొట్లాటలో ఎవరు పైచేయి సాధిస్తారోనని తమకు ఆసక్తిగా ఉందని చెప్పారు. సభలో తమ స్ట్రాటజీ ఏంటో చూస్తారుగా అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సత్యాన్వేషణ దినం

భారతీయ వెలుగు మణికొండ/ఫిబ్రవరి 18

తెలంగాణ రాష్ట్ర శాస్త్రీయ విభాగం కన్వీనర్ ప్రొఫెసర్ రామచంద్రయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి మణికొండలోని పలు విద్యాసంస్థల యందు ప్రయోగాత్మకంగా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. వివిధ విభాగాలలో శాస్త్రజ్ఞులు చేసిన కృషియే మనం ప్రస్తుతం చూస్తున్న ప్రపంచమని, ఆయా విభాగాలలో కృషి చేసిన శాస్త్రజ్ఞులను స్మరించుకోవాలని ఆయన కోరారు




సత్యం కోసం ప్రాణాలర్పించిన ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త బ్రూనో జ్ఞాపకార్థం ఈ రోజు గాయత్రి టెక్నో స్కూల్ మరియు జెడ్పీహెచెస్ మణికొండలో ఏర్పాటు చేసిన 'సైన్స్ టాక్' లో ప్రొఫెసర్ రామచంద్రయ్య విద్యార్థులకు సూర్య కేంద్రక సిద్ధాంతంపై సందేశం ఇచ్చారు

ఈ కార్యక్రమంలో జెడ్పీహెచెస్ ప్రధానోపాధ్యాయులు






నిరంజన్, జన విజ్ఞాన వేదిక గచ్చిబౌలి శాఖ కన్వీనర్ రాహుల్, రాంబాబు, రంగచారి (గణిత విశ్రాంత ఉపన్యాసకులు), కరాటే మరియు యోగా మాస్టర్, కె. ప్రదీప్ కుమార్, విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో దొంగల బీభత్సం

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 18
భారతీయ వెలుగు





దామెర గ్రామంలో మధ్యాహ్నం సమయంలో దొంగతనం చోటుచేసుకుని కలకలం రేపింది. వివరాల ప్రకారం, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని దామెర గ్రామానికి చెందిన ఆవుల సంపత్ ఇంట్లో మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు, సంపత్ కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల నిమిత్తం బయలుదేరి వెళ్లగా, తిరిగి ఇంటికి వచ్చేసరికి తలుపు తెరిచి ఉండటాన్ని గమనించారు. అనుమానం కలగడంతో ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా, బీరువా తాళం పగులగొట్టి అందులోని వస్తువులను చిందరవందరగా పడేసినట్లు కనిపించింది. పరిశీలనలో ఇంట్లో ఉంచిన రూ.2 లక్షల నగదు, సుమారు 8 తులాల బంగారం, 40 తులాల వెండి ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. ఈ ఘటనపై వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘటన స్థలాన్ని పరిశీలించి, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఇంటి పరిసర ప్రాంతాలనుసోదాచేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ పులి రమేష్ తెలిపారు. గ్రామంలో జరిగిన ఈ దొంగతనం ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.

# మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన దని కుమార్ ను ఘనంగా సన్మానించిన చిరు వ్యాపారస్తులు

భారతీయ వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...



కోన దని కుమార్ కు చిరు వ్యాపారస్తులందరూ కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు మాకు న్యాయం చేయండి చిరు వ్యాపారాలు ఆదుకోండి వేడుకొన్న చిరు వ్యాపారస్తులుచిరు వ్యాపారుల జీవనాధారాన్ని కొట్టేసిన గత ప్రభుత్వశీగత ప్రభుత్వంలో మెయిన్ రోడ్ లో ఉన్న షాపులు తొలగించి మున్సిపాలిటీ పక్కన స్థలాల్ని కేటాయించిన కూడా ఇప్పటివరకు శాశ్వతంగా నిర్మాణాలు చేపట్టలేదని వేడుకుంటున్న చిరు వ్యాపారస్తులుమున్సిపాలిటీ పక్కన స్థలంలో గత ప్రభుత్వ పాలకవర్గం హయాంలో సుమారు 60 ప్లాట్లుగా విభజించి బడ్డీ కోట్లకు అనుమతి ఇచ్చినా రు. మెయిన్ రోడ్డు ఆనుకొని స్థలం ఉన్న సరైన విధానం లేక అస్తవ్యస్తమైన చిన్న బాటలతో ఉండటంతో కస్టమర్లను ఆకర్షించలేక చాలామందికి ఏ వ్యాపారం కొనసాగించలేక వ్యాపారాన్ని మూసి వేయడం జరుగుతుందిఇప్పటికైనా కొత్త పాలకవర్గం దీనిపై దృష్టి సారించవలసిందిగాకోరుతున్న చిరు వ్యాపారులు మా జీవనాధారం ఇదే అంటున్న, వ్యాపారాలు అంతంత మాత్రమే ఉండటం వలన ఎక్కడ షాపు పెట్టాలన్న అద్దెలు చూస్తే అధికంగా ఉన్నాయంటూ వాపోతున్న చిరు వ్యాపారస్తులు రెక్కాడితే గాని డొక్కాడని మా బతుకులు ఎవరు ఆదుకుంటారని ఆవేదన చెందుతున్న చిరు వ్యాపారస్తులుఈ వివరాలన్నీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కు తెలుపగా సానుకూలంగా స్పందించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు చెప్పి మీ అందరికీ తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, కుంచం శంకరమ్మ, చెన్నం స్వామి, ఆదిమూలపు పుల్లారావు, పెగళ్లపాటి శ్రీనివాసరావు తదితర చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు

# గంజాయి మరియు మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 18





మహబూబాబాద్ మున్సిపాలిటీ లోని అనంతారం రోడ్లో గల మోడల్ స్కూల్ మరియు మహబూబాబాద్ బస్టాండ్ సమీపంలో గల నలంద డిగ్రీ కాలేజీలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల దుర్వినియోగంపై మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి. చిరంజీవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు గంజాయి మరియు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించడం జరిగింది. తదుపరి వారు ఎటువంటి చెడు వ్యసనాలకు అలవాట్లకు లోను కాకుండా, తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించి/ ఉన్నత ఉద్యోగులుగా జీవితంలో స్థిరపడాలని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ ఎస్సై మౌనిక, కానిస్టేబుళ్లు వెంకట నరసయ్య, యాదగిరి, రాజు ఁ శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు నలంద డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ పాల్గొన్నారు

# కారు ప్రమాదంలో బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కడికక్కడే మృతి..

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి18
( భారతీయ వెలుగు న్యూస్):-





మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ యజమాని, బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు వనపర్తి రోహిత్ గుప్తా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అతివేగంగా వస్తున్న కారు చెట్టును ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున కొల్చారం శివారులో హైదరాబాద్ ప్రధాన రహదారి పై జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, కొల్చారం పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ యజమాని, బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు వనపర్తి రోహిత్ గుప్తా, తన స్నేహితుడు కామారెడ్డి జిల్లాకు చెందిన విజయ్ తో కలిసి విజయవాడలో జరిగిన బీసీవై పార్టీ బీసీ సింహగర్జన కార్యక్రమానికి హాజరై తిరిగి మెదక్ కు వస్తున్నారు. ఈ క్రమంలో రోహిత్ నడుపుతున్న కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టి పక్కనే ఉన్న కట్ చేసిన చెట్టు మొదలు పై నుండి కిందికి వెళ్ళింది. ఈ సంఘటనలో రోహిత్ గుప్త అక్కడికక్కడే మృతి చెందగా విజయ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే క్షతగాత్రున్ని108సహాయంతో మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అల్లాను ఆరాధిస్తూ మీరు చేసే ఉపవాస దీక్ష తో అన్నింటా అందరికి మంచి జరగాలి...

**-పవిత్ర రంజాన్ మాసం శు భాకాంక్షలు తెలిపిన....**

**- మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్...**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ని ఫిబ్రవరి18
( భారతీయ వెలుగు న్యూస్):-



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గారు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఈ మాసంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# మిరియాల రమణ గుప్తా ను సత్కరించిన శ్రీపాల శెట్టి వెంకటరావు

భారతీయ వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//



మధిర పట్టణంలో 14 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన కౌన్సిలర్ శ్రీపాలశెట్టి వెంకట్రావు మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తాని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మల్లు భట్టి విక్రమార్క గారి నాయకత్వంలో మిరియాల రమణ గుప్తా గారు పార్టీ గెలుపునకు కు కృషి చేసారని , అందుకే మధిర మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టి కైవసం చేసుకుంది అని అన్నారు. భవిష్యత్తులో పార్టీకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు శ్రీపాల శెట్టి వెంకటరావు తెలిపారు.

# దళిత కాంగ్రెస్ తాడ్వాయి మండల విస్తృత స్థాయి సమావేశం

భారతీయ వెలుగు తాడ్వాయి మండల ప్రతినిధి



దళిత కాంగ్రెస్ తాడ్వాయి మండల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చిన.......
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తాడ్వాయి మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు మరియు మండల ఉపాధక్షులు పురుషోత్తం నారాయణ గారు....

తేదీ:- 22.02.2026 అనగా ఆదివారం రోజున తాడ్వాయి మండల కేంద్రంలో నీ రైతు వేదిక వద్ద ఉదయం 10:00 గంటలకు జరిగే దళిత కాంగ్రెస్ మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నారు...
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ , తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ , మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య - సునీల్ దొర , సహకార సంఘం మాజీ చైర్మన్ లు పులి సంపత్ గౌడ్ , పాక సాంబయ్య , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు , గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి గారు హాజరు కానున్నారు...
కావున మండలంలో నీ దళిత కాంగ్రెస్ నాయకులు , యువకులు , మహిళా నాయకురాలు , అనుబంధ సంఘాలు నాయకులు , ప్రతి ఒక్కరూ అదిఖ సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ........
మీ......
వావిలాల రాంబాబు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు.
పురుషోత్తం నారాయణ.

# చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ గార్లకి ఘనంగా సన్మానం

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 18
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం



ఫ్రూట్స్ మర్చట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం నాగేందర్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ వార్డు కౌన్సిలర్ మురళి సుష్మ ఫ్రూట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి శాలువలతో పూలమాలలతో అభినందించి ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అధ్యక్షులు బద్దం నాగేందర్ ఉపాధ్యక్షుడు లింగరాజు కార్యదర్శి బానోతు వెంకటేశ్వర్లు కోశాధికారి ఎస్.కె ఉస్మాన్ చాంద్ భాషా నాగులు మీరా ఏ.శ్రీనివాస్

# మున్సిపల్ చైర్ పర్సన్ పదవి స్వీకార కార్యక్రమానికి ఆహ్వానం!

భారతీయ వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//



రేపు ఉదయం 10 గంటలకు మున్సిపాలిటీ కార్యాలయం లో మధిర మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన సామినేని సుజాత గారు చైర్ పర్సన్ పదవిని చేపట్టే కార్యక్రమానికి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున మీ అందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాము.
మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, పట్టణ అఖిల పక్ష రాజకీయ నాయకులు, పత్రికా విలేఖరులు, పట్టణ సేవా సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీ అధ్యక్షులు, డివిజన్ కమిటీ ఇన్చార్జిలు, పేజ్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యూత్, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన చైర్పర్సన్ గారికి అభినందనలు తెలియజేయవలసిందిగా కోరుతున్నాము...

ఇట్లు
మిర్యాల వెంకటరమణ గుప్తా
మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
సూరంశెట్టి కిషోర్
మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
చావా వేణు
బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు
మరియు మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు

# జాతి సమైక్యతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన తెగువ అమోఘం.







- **పటేల్ ముందు చూపుతో భారతదేశం శక్తివంతమైన దేశంగా ఉన్నది,**
- **శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్.సుజాత.**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి. 18,2026.

దేశ స్వాతంత్ర్య అనంతరం భారతదేశంలోని స్వదేశీ సంస్థానాలను భారత దేశ యూనియన్ లో విలీనం చేయడంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన తెగువ అమోఘమైనదని శాతవాహన యూనివర్సిటీ సోషియాలజీ విభాగం ప్రొఫెసర్ ఎస్.సుజాత అన్నారు. మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం నిర్వహించిన " ఐరన్ మ్యాన్స్ విజనరీ లీడర్ షిప్ లిబరేషన్ ఆఫ్ హైదరాబాద్" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ సోషియాలజీ విభాగం ప్రొఫెసర్ ఎస్. సుజాత మాట్లాడుతూ, భారత జాతిని జాగృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక భూమిక పోషించారన్నారు. భారత దేశ నాయకులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు తమ మూలాలను మరిచిపోకుండా జీవితంలో ఎదగాలన్నారు. తెలంగాణ సంస్కృతి చాలా గొప్పదని పేర్కొన్నారు. అదే విధంగా రాజకీయాలు మనం చూసే కోణాన్ని బట్టి మారతాయన్నారు. ఇలాంటి జాతీయ సదస్సులు ఈ ప్రాంతంలో జరగడం శుభసూచకమని పేర్కొన్నారు. మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జైకిషన్ ఓజా మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ సదస్సు సఫలీకృతమైందన్నారు. సుమారు 50 పరిశోధన పత్రాలను ఈ సదస్సులో సమర్పించారన్నారు. ఇలాంటి సెమినార్లు ఈ కళాశాలలో ఇంకా నిర్వహిస్తామన్నారు. ఈ రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో సెమినార్ కన్వీనర్ డాక్టర్ కె.రాజయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## ది కేరళ స్టోరీ సీక్వెల్..ట్రైలర్ విడుదల

### సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్


2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమా సమాజంలోని చేదు నిజాలను ధైర్యంగా చూపిస్తోందని మరికొందరు సమర్థిస్తున్నారు.

## చాలాకాలం రుచి, వాసన శక్తిని కోల్పోయా

### తన అనారోగ్యంపై మమ్ముట్టి తొలిసారి వివరణ



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై తొలిసారి స్పందించాడు. గత ఏడాది జూన్ సమయంలో ఆయన అనారోగ్యానికి గురై దాదాపు నాలుగు నెలల పాటు సినిమాలకు విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. తాను చాలా కాలం పాటు రుచి, వాసన చూసే శక్తిని కోల్పోయానని, ఇప్పుడి ప్పుడే నెమ్మదిగా ఆ ఇంద్రియ జ్ఞానాన్ని తిరిగి పొందుతున్నానని తెలిపారు. కంటి చూపు, వినికిడితో పాటు శ్వాస తీసుకునేటప్పుడు వాసనను గుర్తించగలగడం కూడా ఒక గొప్ప వరమని, అటువంటి సామర్థ్యాలను కోల్పోయినప్పుడే వాటి విలువ అర్థమవుతుందని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ముఖ్యంగా వినికిడి శక్తి లేని వారి బాధ వర్ణనాతీతమని, మనం ఇతరుల గొంతును వినగలుగుతున్నాం కాబట్టే వారిని మెల్లగా మాట్లాడమని అడగగలమని, కానీ ఆ సామర్థ్యం లేని వారికి శబ్దాల మధ్య తేడా తెలియదని పేర్కొన్నారు. ప్రస్తుతం మమ్ముట్టి పూర్తి ఆరోగ్యంతో తిరిగి షూటింగ్‌లలో బిజీ అయ్యారు. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బ్జడెట్ చిత్రం 'పేట్రియాట్'. ఈ సినిమా కోసం మమ్ముట్టి ఇటీవలే డబ్బింగ్ పనులను కూడా పూర్తి చేశారు. ఈ సినిమా మలయాళ చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలవనుంది. ఎందుకంటే సుమారు 18 ఏళ్ల తర్వాత మమ్ముట్టి, మోహన్ లాల్ కలిసి పూర్తిస్థాయి పాత్రల్లో స్క్రీన్‌ను పంచుకుంటున్నారు. వీరిద్దరితో పాటు విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. నయనతార, కుంచాకో బోబన్ ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




### అక్కినేని ప్రేమాభిషేకానికి

## 45 ఏళ్లు పూర్తి

అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే ఐకానిక్ సినిమా 'ప్రేమాభిషేకం'. అప్పట్లో ఇది సిల్వర్ జూబ్లీ జరుపుకుంది. దేవదాసు తరవాత మళ్లీ అంతటి సినిమాగా ప్రాచుర్యం పొందింది. ఈచిత్రం విడుదలై 45 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ప్రత్యేక వీడియోను పంచుకుంది. లక్షల మంది హృదయాల్లో ఏఎన్నార్ ఎప్పటికీ జీవించే ఉంటారని పేర్కొంది.



## అలియాకు బాఫ్టా గౌరవం

ప్రముఖ బాలీవుడ్ కథానాయిక అలియా భట్‌కు మరోసారి అంతర్జాతీయ గౌరవం దక్కింది. బాఫ్టా(బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) 79వ ఎడిషన్ పురస్కారాలను అందించే ప్రెజెంటర్ల జాబితాను ప్రకటించింది. అందులో మన దేశం నుంచి బాలీవుడ్ కథానాయిక అలియా భట్ పాల్గొననున్నారు. గతంలో ప్రియాంక చోప్రా, దీపికా పదుకొణెలకు ఈ గౌరవం దక్కింది. ఈ వేడుక.. లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో ఫిబ్రవరి 22న జరగనుంది. బాఫ్టా అవార్డుల నామినేషన్‌లలో బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ విభాగం నుంచి మణిపురి చిత్రం 'బూంగ్' నామినేట్ అయింది. తల్లిని బహుమతితో ఆశ్చర్యపరచాలని ప్రయత్నించే బూంగ్ అనే బాలుడి కథాంశంతో తెరకెక్కిందీ చిత్రం. దీంతో దర్శకురాలు లక్ష్మీ ప్రియదేవి కూడా ఈ వేడుకకి హాజరవుతారని సమాచారం. ఈ సినిమాని ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వాని తదితరులు సంయుక్తంగా నిర్మించారు.

### అల్లు, అట్లీల మూవీ రికార్డు

## అనౌన్స్‌మెంట్ సాంగ్‌కు మిలియన్ వ్యూయర్స్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ ఎఎ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఓ పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది.



ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్ అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్ ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ 2026లో ప్రారంభం కానుంది.

## బాలీవుడ్ వైపు తొలి అడుగు?

గతేడాది 'మదరాసి', 'కాంతార 2' లాంటి చిత్రాలతో మంచి విజయాన్ని అందుకుంది కథానాయిక రుక్మిణీ వసంత్. చిత్రపరిశ్రమకు వచ్చిన తక్కువ రోజుల్లోనే భాషతో సంబంధం లేకుండా అవకాశాల్ని అందుకుంటోన్న ఈ భామ.. బాలీవుడ్‌లో తన తొలి చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. 'కిల్' ఫేమ్ నిఖిల్ నగేశ్ భట్ దర్శకత్వంలో హిందీ హీరో కార్తిక్ ఆర్యన్ ఓ చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా రుక్మిణీని ఎంపిక చేసినట్లు సమాచారం. స్క్రిప్ట్ ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, త్వరలో నటీనటుల వివరాలతో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నాయని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. టీ సిరీస్ నిర్మాణంలో రాబోతున్న ఈ సినిమాతో రుక్మిణి, కార్తిక్‌ల జోడీ మెరుపులు ఎలా ఉంటాయో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం రుక్మిణి ఖాతాలో 'టాక్సిక్'తో పాటు పలు చిత్రాలున్నాయి.



Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131